నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

23 గురువారం, మే 2024 పేజీలు: 08


# ఓబులవారిపల్లిలో మెజార్టీ ఎవరికో?



ధీమగా కూటమి నాయకులు - మెజార్టీ పై ఆశల్లో వైసిపి

రైల్వే కోడూరు విజేత ను తేల్చనున్న మండల మెజార్టీ - ఎవరి లెక్కలు వారివి

ముక్కా సొంత మండలంలో మెజార్టీ పై కూటమి ఆశలు

ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛ్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి సొంత మండలం ఓబులవారిపల్లి పై ఇప్పుడు అందరి దృష్టి నెలకొని ఉంది. ఓబులవారిపల్లి మండలంలో వైసిపితో పాటు టిడిపి కూడా బలంగా ఉండడం, టిడిపి ఇన్చార్జ్ ఎంత మండలం కావడంతో ఈ మండలాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్నికల నిర్వహించారు. రైల్వే కోడూరు విజేతను నిర్ణయించే మండలంలో ప్రస్తుతం అందరి నోళ్లల్లో నానుతుంది. కూటమి అభ్యర్థి ఆరవ శ్రీధర్ ది కూడా ఇదే మండలం కావడంతో మరి మెజార్టీ పై ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. ముఖ్యంగా ఓబులవారిపల్లి మండలంలో భారీగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు పలువురు తెలుపుతున్నారు. ఎంపీకి మిధున్ రెడ్డికి వేసి ఎమ్మెల్యేకి అరవ శ్రీధర్‌కు వెయ్యమని కొందరు వైసిపి నాయకులే ప్రోత్సహించారనీ వార్తలు గుప్పుమనడంతో, మరి ఈ క్రాస్ ఓటింగ్ ఓబులవారిపల్లి మండలంలో ఎవరికి మేలు చేస్తుందో, ఎవరికి కీడు చేస్తున్నా అంతు పట్టని పరిస్థితుల్లో ఎవరికి వారు మెజార్టీ లెక్కల్లో మునిగిపోయారు. బూతులవారీగా ఎవరికి ఎన్ని ఓట్లు పడ్డాయో సమాచారం తెప్పించుకొని మరి మెజార్టీ పై ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. వైసీపీకి ఓబులవారిపల్లి మండలంలో గత ఎన్నికల్లో మంచి మెజార్టీ వచ్చినా, ఈసారి వారి ప్రత్యర్థిది కూడా అదే మండలం కావడంతో 8లో

# ఓట్ల లెక్కింపు పక్రియను పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహిస్తాం..!

**రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**



కడప, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సజావుగా, పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు.. కౌంటింగ్ కేంద్రంలో నిరంతర నిఘా కెమెరాలు, ప్రత్యేక భద్రతా చర్యలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంసీసీ అమలు, 144 సెక్షన్ పాటింపుపై జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నన్నారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుంది. అలాగే మొదటి ర్యాండమైజేషన్ 25వ తేదీన జరుగుతుంది. ఎంతో పటిష్టంగా పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రతా చర్యలను 8లో

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కాగా అమలు చేయాలి**

**నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే చర్యలు : జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్**







రాయచోటి, మేజర్‌న్యూస్ : జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలి. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ జిల్లాస్థాయి ఇసుక కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఉన్న అన్ని ఇసుక రీచ్ లను తనిఖీ చేసి ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లేదా ఎక్కడైనా రీచ్ లలో మిషన్లు పెట్టి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే అట్టి వివరాలపై జిల్లా కలెక్టర్లకు ఈనెల 21 లోపు నివేదిక సమర్పించాలని మైనింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాలను జారీ చేసి ఉన్నారు. ఈ మేరకు జిల్లాలో అనుమతులు ఉన్న ఇసుక రీచ్ లు మరియు అనుమతుల కాల పరిమితి తీరిపోయిన ఇసుక రీచులను కూడా సభ్యులందరూ తనిఖీ చేసి రిపోర్టు సమర్పించడం జరిగిందన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మార్గదర్శకాలు మేరకు తరచు ఇసుక రీచ్ లను సందర్శించాలన్నారు. అలాగే మండల స్థాయిలో కూడా తాసిల్దార్లు, ఆర్డీవోలు కూడా సిబ్బందిని నియమించి ఇసుక రీచ్ లో 24/7 ప్రకారం పర్యవేక్షణ చేయాలన్నారు. కమిటీలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంగా తనిఖీలు చేసి అక్రమ ఇసుక రవాణాన్ని అరికట్టేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి డి రవి ప్రసాద్, పోలీసు, రెవెన్యూ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బోర్డ్, ట్రాన్స్పోర్ట్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటాం..

**ఏ కష్టం వచ్చినా ఆదుకుంటాం : టిడిపి నేతల కుటుంబాలకు బత్యాల భరోసా**



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : అధైర్య పడవద్దని, అండగా ఉంటామని, టిడిపి కుటుంబాలకు ఏ కష్టం రాకుండా నిరంతరం అందుబాటులో ఉంటామని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు భరోసా ఇచ్చారు. ఎన్నికల రోజు పుల్లంపేట మండలం దలవాయిపల్లి పోలింగ్ కేంద్రం నందు జరిగిన ఘర్షణలో దలవాయపల్లికి చెందిన మల్లు వెంకటేశ్వర రెడ్డి అలియాస్ రాజారెడ్డి, మల్లు సిద్ధారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, దస్తగిరి, సిద్దిక్ లను మూడు రోజుల క్రితం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బుధవారం జైల్లో ఉన్న టిడిపి నాయకుల కుటుంబీకులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడొద్దు అండగా ఉంటా ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని కక్షపూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు పెట్టిన ఏ ఒక్కరిని వదిలిపెట్టనని ఆయన హామీ ఇచ్చారు. బూత్‌లలో దౌర్జన్యం చేసిన వారు బయట దర్జాగా తిరుగుతున్నారని, ఇతర ప్రాంతాల నుండి వచ్చి గ్రామాలలో దాడులు చేసినా పోలీసులు బాధితులను అరెస్టు చెయ్యడం చూస్తుంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని,వైసిపి 4లో

# ఉత్కంఠ భరితంగా బద్వేలు ఫలితాలు..!

**అయోమయంలో రాజకీయ విశ్లేషకులు**

కలసపాడు మేజర్ న్యూస్: బద్వేల్ నియోజకవర్గంలోని ఓటర్ల నాడి ఎలా ఉందో ఏ ఒక్కరికి అంతు పట్టని విధంగా ఉందని పలువురు మేధావులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం కౌంటింగ్ బాక్సులు విప్పేంతవరకు ఎవరు విజేత అనే విషయం తెలియడం కష్టమే. బద్వేలు నియోజకవర్గ శాసనస సభ్యులుగా ఎవరు విజేత గా నిలుస్తారో అన్న మీ మాంసలో నియోజకవర్గ ప్రజలు, రాజకీయ విశ్లేషకులు ఎదురుచూస్తున్నారు ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటి నుంచి రాజకీయాలలో చాలా వరకు బద్వేలు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి గెలిచే అభ్యర్థి ఎవరై ఉంటారని మీమాంసలో ప్రజలు రాజకీయ విశ్లేషకులు అంచనాలతో మునిగి తేలుతున్న విషయం అందరికీ తెలిసిందే.రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ విశ్లేషకులు పొత్తులతో బిజేపి, టీడీపి, జనసేన పార్టీల ఉమ్మడి కూటమి అభ్యర్థివిజేత గా నిలుస్తారని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆపార్టీ ముఖ్య నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరో కోణంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యన్.డి. విజయ జ్యోతి విజయం సాధించడం ఖాయమని అంటున్నారు ఈ విషయం కలసపాడు పోరుమామిళ్ల, కాశినాయన మండలాల్లోని టిఫెన్ సెంటర్ల దగ్గర,హొటళ్ళు టీస్టాల్, కిరాణా షాపులు, బస్టాండ్ సెంటర్ల దగ్గర నుండి ఎక్కడ ఇద్దరికీ మించి 8లో

# పారిశుధ్య కార్మికులచే వ్యవసాయ పనులు చేయించడం విడ్డూరం

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మునిసిపల్ కార్యాలయంలో పిట్టరు గా విధులు నిర్వహిస్తున్న రంగాచారి అనే ప్రభుత్వ ఉద్యోగి,సిటిఎం సమీప ప్రాంతంలో తన వ్యవసాయ క్షేత్రంలో మున్సిపల్ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న రోజు వారి వర్కర్లతో తన వ్యవసాయ పనులు చేయిస్తున్నారని వచ్చిన కథనం తీవ్రంగా స్పందించారు.ఈ సంద్భంగా సిపిఐ పార్టీ మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఫిర్యాదు చేయడానికి వెళ్లగా మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో లేరన్నారు.ఈ సందర్భంగా సిపిఐ మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో పారిశుధ్య కార్మికులు కొరత ఉందని, కార్మికులపైన పనిభారం పెరుగుతుందని,ఈ నేపథ్యంలో పిట్టరుగా విధులు నిర్వహిస్తున్న రంగాచారి అనే ప్రభుత్వ ఉద్యోగి డైలీ వేజ్ వర్కర్లను తీసుకెళ్లి తన వ్యవసాయ పనులు చేయించడం సరైనది కాదని,ప్రభుత్వం వేల రూపాయలు జీతాలు ఇస్తూ ప్రజలకు సేవ చేయడానికి నియమిస్తే, అధికారులు తమ సొంత పనులు ఉపయోగించుకొని అధికార దుర్వినియోగం చేస్తున్నారన్నారు. మున్సిపల్ వర్కర్లు రంగాచారి పొలంలో పనికిరాకుండా నిరాకరిస్తే నానా రకాల దుర్భాష లాడుతారని,మిమ్మలని వర్కర్లుగా తొలగిస్తానని, రంగాచరి వర్కర్స్ ని బెదిరిస్తాడన్నారు. రంగాచరి పొలంలో నిర్మించిన రేకుల షెడ్డుకు మున్సిపల్ కార్యాలయం చెందిన పైపులు ఉన్నాయని,అతను బోరు బావిలో కూడా మోటర్,పైపులు,మునిసిపల్ కార్యాలయంకు చెందిన వేనని ఆరోపించారు. రంగాచారి పూర్తిగా అధికార దుర్వినియోగం చేశారని, మున్సిపల్ కమిషనర్ స్పందించి దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి, రంగాచారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు రెడ్డి, మాధవ్ పాల్గొన్నారు.

# షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి పదవి చేపట్టాలి

### ముంబై హాజీ అలీ దర్గాలో బీబీ సైదు ప్రార్థనలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : జూన్ 4వ తేదీన వెలువడనున్న ఏపీ శాసన సభ ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని, తద్వారా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని తెలుగు దేశం పార్టీ యువ నాయకులు బీబీ సైదు ధీమా వ్యక్తం చేశారు. తన అభిమాన నాయ కుడు మదనపల్లి నియోజక వర్గం ఉమ్మడి పార్టీల టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా విజయం సాధించి, మంత్రి పదవి చేపట్టాలని మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకుడు బీబీ సైదు ముంబై హాజీ అలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాడు.ఈ సందర్భంగా బుధవారం బీబీ సైదు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కూటమికి జేజేలు పలికారని,మే 13న జరిగిన ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వంపై కసితో సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఓట్లు వేశారన్నారు.ఇక మదనపల్లి నియోజక వర్గంలో షాజహాన్ బాషా భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. గతంలో ఆయన చేసిన మంచి పాలనను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఆయనకు మద్దతు తెలిపారన్నారు.గతంలో ఆయన నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, పాలన పట్ల మంచి అవగాహన ఉన్న నాయకుడు షాజహాన్ బాషా మరోసారి ఎమ్మెల్యే అయితే నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం, మదనపల్లి నియోజకవర్గం బ్రహ్మాండమైన అభివృద్ధి కోసం షాజహాన్ బాషా ఎమ్మెల్యే కావాలని ముంబై హాజీ అలీ దర్గాలో ప్రార్థనలు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.అల్లా దీవెనలు,ప్రజల ఆశీస్సులతో షాజహాన్ బాషా ఎమ్మెల్యేగా గెలిచి అనంతరం మంత్రిగా బాధ్యతలు చేపడతారని సైదు ఆకాంక్షించారు.

# వాయల్పాడులో సేవా కార్యక్రమాలకు హెల్పింగ్ మైండ్స్ శ్రీకారం

### అందుబాటులోకి ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి ముఖ్య కేంద్రంగా ఫుడ్ బ్యాంక్ సేవలు,మహిళల కోసం ప్యాడ్ బ్యాంక్ సేవలు,క్యాన్సర్ బాధితుల కోసం హెయిర్ డోనేషన్, రక్తదాతలు కోసం గూగుల్ ప్లే స్టోర్,హెల్పింగ్ మైండ్స్ సొసైటీ యాప్ వంటి సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవా సంస్థ బుధవారం వాయల్పాడులో ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరైనా చనిపోతే మృతదేహం ఉంచడానికి బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు ఉచితంగా వాయల్పాడులో అందుబాటులో ఉంటాయన్నారు. కుల, మతాలకు అతీతంగా ఉచితంగా సేవలు పొందాలని, తమ సంస్థ సేవలు మరింత విస్తృతమయ్యేలా తమ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. వాయల్పాడు యువత మాట్లాడుతూ ఎవరైనా చనిపోతే మృత దేహం ఉంచాలంటే దాదాపు ఇరవై కిలోమీటర్లు ప్రయాణించే ఇబ్బందులను గురించి హెల్పింగ్ మైండ్స్ దృష్టికి తీసుకెళ్లడంతో వాయల్పాడులో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో కుల, మతాలకు అతీతంగా ఉచితంగా బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు.బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు అన్ని మతాలు,కులాల వారు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షాహిద్, అషర్, ఇర్ఫాన్, సయ్యద్ బాషా, భరత్, ఆసీఫ్, మొఖద్దర్, ఆసీఫ్, అర్షద్, కిరణ్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన ఉండాలి

### ఉప సర్పంచ్ శివ సాయి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలం లో ప్లాస్టిక్ కవర్ల వాడుతున్న పానీ పూరి తోపుడు బండ్ల వ్యాపారాలు తదితరు వాటిపై నిషేధాన్ని కొనసాగించాలని రైల్వే కోడూరు ఉప సర్పంచి తోటశివ సాయి అన్నారు. ఈ సందర్భంగా ఈవో అధ్యక్షతన వ్యాపారస్తులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించాలని వారు తెలిపారు ముఖ్యంగా పానీ పూరి తోపుడుబండ్ల వారికి ప్రత్యేక జంబో బ్యాగులను అందజేస్తున్నామని వాటి ద్వారా ప్రత్యేకంగా సంబంధిత వేస్టేజ్ ని కవర్లలో ఉంచాలని అలా లేనిపక్షంలో పంచాయతీ వారు కఠిన నిర్ణయాలు తీసు కుంటారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను ఆచరించి పంచాయతీని ఆదర్శ వంతంగా చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి బుడిగి శివయ్య, శానిటైజర్ ఇన్స్పెక్టర్ నౌసద్ అలీ, బిల్లు కలెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# లైబ్రరీలో స్పోకెన్ ఇంగ్లీష్



యర్రగుంట్ల మేజర్ న్యూస్ వేసవిజ్ఞాన శిబిరం ప్రారంభించినప్పటి నుండి ప్రతిరోజు లైబ్రరీ నందు విద్యార్థిని విద్యార్థులకు ఒక సబ్జెక్టు నందు నీతి కథలు నందు జ్ఞాన బోధ చేయటమే కాకుండా, పాఠాలను గురించి బోధించడమే కాకుండా బుధవారం స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కల్పిం చడంలో విద్యార్థులకు రిటైర్డ్ టీచర్ జగన్నాథ్ మేలుకువలు, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా బ్రతుకు వచ్చని నేర్పిం చారు. ఇందులో భాగంగా గ్రంధాలయ అధికారులు ఉమా దేవి, 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# తోగటవీర క్షత్రియ విద్యార్థులకు, జూన్ 9న బహుమతులు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక తోగటవీర క్షత్రియ ఉద్యోగులు వృత్తి నిపుణుల సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో 2023 - 24 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షల యందు ఉత్తమ ప్రతిభ కనబరచిన గవర్నమెంట్, జడ్పీ హైస్కూల్, మున్సిపల్ స్కూల్ లలోని విద్యార్థినీ విద్యార్థినులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు జూన్ 9వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు వారి సేవా సంఘ కార్యాలయం నందు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు, పదవ తరగతి నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు వసంతపేటలోని సంఘ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవలసిందిగా సేవా సంఘం అధ్యక్షులు ఈడెం లక్ష్మీనారాయణ, స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. సమావేశంలో అసిస్టెం ట్ సెక్రటరీ పల్లా శివ నాగయ్య, వైస్ చైర్మన్ బొలిశెట్టి శ్రీను, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు హరి, గోవిందు రామ మునయ్య పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎఫ్ఆర్ఓ రఘునాథ్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని బద్వేల్‌రోడ్‌లో ఉన్న ఎస్సార్ పెట్రోల్ బంక్ ఎదు రుగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని, విధినిర్వహణ ముగించుకొని అటువైపు నుండి వస్తున్న పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి తన కారులో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి తన మానవత్వం చాటుకొన్నారు. ఫారెస్ట్ సెక్షన్ అధికారి రమణ, బీట్ అధికారి కరుణాకర్, డ్రైవర్ రమణ సహకారం అందించారు.

# పోలీసులు మాక్ డ్రిల్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో పోలీసులు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి చైతన్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని స్థానిక పట్టణంలోని టోల్గేట్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి చైతన్య మాట్లాడుతూ రేపు నెల 4న ఫలితాలు సందర్భంగా ఎవరైనా అల్లర్లు చేపడితే పూర్తిస్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల ఆధీనంలో పరిపాలన ఉంటుందని అన్నారు. ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లు సురేందర్ నాథ్ రెడ్డి, టి బాబు, ఎస్ఐలు డాక్టర్ నాయక్ తో పాటు పోలీసు ఫోర్సు పాల్గొన్నారు.

# అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి : డివైఎఫ్ఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అడ్మిషన్లు నెరవేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మల మడుగు పట్టణ డివైఎఫ్ఐ నాయకుడు వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లాలో నారాయణ, చైతన్య మరికొన్ని కార్పొరేట్ మరియు ఇంటర్నేషనల్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో ఒకటి రెండు బ్రాంచ్లకు పర్మిషన్లు తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచ్ లు నడుపుతున్నారని తెలియజేశారు. తక్షణమే జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలను ఒక అధికారిని నియమించి విద్యాసంస్థల అన్ని సందర్శించి చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లితండ్రులను ఫీజుల దోపిడీ నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, వెంకటేష్ పాల్గొన్నారు.

# హజ్ యాత్ర విజయవంతంగా సాగాలి

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఆకాంక్ష



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,బెంగళూరు బస్టాండ్ నందు బుధవారం హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదరులకు (హజ్జీలు) కలిసి ఆత్మీయ పలకరింపులో మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా పాల్గొన్నారు.స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు స్థానికుల ఆహ్వానం మేరకు 28 మంది హజ్ యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదరులను కలుసుకొని వారి ప్రయాణం విజయవంతంగా పూర్తి చేసుకొని ఆరోగ్యంగా తిరిగి స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు. ముస్లింలకు ఎంతో పవిత్రమైన హజ్ యాత్రను జీవితంలో ఒకసారైన వెళ్లాలని సూచించారు.అదేవిదంగా మదనపల్లి రూరల్ మండలం సిటిఎం నుండి తెలుగుదేశం నాయకులు స్వామి మరియు నరసింహులు, కార్యకర్తలు షాజహాన్ బాషాను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఎన్నికల లెక్కింపులో షాజహాన్ బాషా ఘన విజయం సాధించి, నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తారని పేర్కొన్నారు.

# లక్ష్మి నరసింహ స్వామి జయంతి



పులివెందుల మేజర్ న్యూస్: ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. బుధవారం ముద్దనూరు రోడ్డు సమీపంలో ఉన్న వాసవి కాలనీలో వెలసిన లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి భక్తులు తరలి వచ్చారు. భక్తులకు తీర్థప్రదాలు ఆలయ కమిటీ పంపిణీ చేసింది.

# నేడు పోరుమామిళ్లలో టిబి ముక్త్ భారత్ కార్యక్రమం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం లోని అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్లయందు వయోజనులకు క్షయ టీకాల కార్యక్రమం జరుగుతుంది అని ఆరోగ్య విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు తెలిపారు. టి.బి.(క్షయ)ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 18 ఏళ్లు దాటిన వారికి ప్రత్యేకంగా గుర్తించి, మధుమేహ వ్యాధిగ్రస్తులకి, ధూమపానం చేయువారికి, టీబి మందులు వాడి తగ్గిన వారికి, టిబి వ్యాధి కుటుంబ సభ్యులకి, 60 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి మరియు బాడి మాస్ ఇండెక్స్, 18 ఏళ్లలోపు ఉన్నవారికి బీసీజి టీకాను ఉచితంగా వేయినున్నట్లు మండల వైద్యాధికారి మేరీ ఎల్సా డాక్టర్ శ్రీవిద్య డాక్టర్ కరిష్మా తెలిపారు. ప్రతి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లో ఆరోగ్య సిబ్బంది వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకొని ప్రతి గురువారం ప్రత్యేకంగా పెద్దలకి బీసీజీ వ్యాక్సిన్ వేయబడును, కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని టీబీ రహిత భారతదేశంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# రైతులకు ఉపాధి హామీ పథకంతో మహర్దశ



ములకలచెరువు,మేజర్ న్యూస్, మే 23: ములకలచెరువు మండలంలోని రైతులకు ఉపాధి హామీ పథకం పనుల ద్వారా రాబోయే రోజుల్లో మహర్దశ పట్టనున్నట్లు ఎంపీడీవో పోల్లప్ప తెలిపారు. బుధవారం ఆయన ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో జరిపిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని పాడి రైతుల సంక్షేమం కోసం పశుగ్రాసం నాటుకోవడానికి అదే విధంగా రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ నీటితో పండ్లతోటల పెంపకానికి ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు లబ్ధి పొందేలా క్షేత్ర సహాయకులు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

తంబళ్లపల్లె:-రైతులకు ఉపాధి హామీ పథకం పనుల ద్వారా రాబోయే రోజుల్లో మహర్దశ పట్టనున్నట్లు ఉపాధి హామీ ఏపీడి మధుబాబు తెలిపారు. మండలంలో 21 పంచాయతీలలో వందమంది రైతులు తక్కువ లేకుండా ఈ పథకం పై దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని చూసే ఎంతమంది రైతులకైనా అవకాశం కల్పిస్తామని ఈ వేసవిలో పశుగ్రాసం లేక ఇబ్బందులు పడిన పాడి రైతులు ఈ చక్కటి అవకాశాన్ని చేసుకోవాలన్నారు. నేటి నుండే క్షేత్ర సహాయకులు గ్రామాల్లో రైతులకు ఈ రెండు పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారి ఆర్థిక పురోభివృద్ధికి సహకరిస్తామన్నారు.ఈ సమీక్షలో ఏపీఓ అంజనప్ప, ఇంజనీర్ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణ, శంకర, నాగార్జున, శేఖరమ్మ, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : చౌడేపల్లె మండలంలో రోడ్డు ప్రమాదం జరిగి ఓ మహిళ తీవ్రంగా గాయపడిందని ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలి పారు. మండలంలోని బోయ కొండకు చెందిన ఎం.రాధమ్మ (50) ఊరికి సమీపం లోని తన వ్యవసాయ బోరువద్దకు వెళ్లింది. మధ్యాహ్నం తిరిగి ఇంటికి నడుచి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగాగాయపడి రోడ్డుపై పడి ఉన్న బాధితురాలిని స్థానికులు గుర్తించి. కుటుంబీకులకు సమాచారం అందించారు. వెంటనే వారు బాధితురాలని 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. దీంతో ఆమె ప్రాణా పాయం తప్పి కోలుకుంటోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రాజుపాలెంలో ఇంటర్‌కు ప్రవేశాలు

## గ్రామాల్లో పర్యటించిన ఉపాధ్యాయ బృందం



రాజుపాళెం,మేజర్ న్యూస్: వచ్చే జూన్ 1వ తేదీ నుంచి మండల కేంద్రమైన రాజుపాళెంలోని జడ్పీ హైస్కూల్లో ఇంటర్ కో- ఎడ్యుకేషన్ విద్యను ప్రారంభిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జి. ఆర్ వేళాంగ్ కుమార్ తెలిపారు. బుధవారం ఉపాధ్యాయుల బృందం గ్రామాల్లో పర్యటించారు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కలిసి రాజుపాళెంలోని ప్రభుత్వ ఇంటర్ కాలేజీలో ప్రవేశం పొందాలన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 40 సీట్లు సిఇసి 40 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. పీజీ చేసిన ఉపాధ్యాయ బృందంచే మంచి బోధన అందిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఇంటర్ కళాశాలకు అన్ని అంగులతో కూడిన భవనాలను నిర్మించినట్లు తెలిపారు. ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించేందుకు బాగా కృషి చేస్తామన్నారు ఈ అవకాశాన్ని పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు స్వచ్ఛమైన మినరల్ వాటర్ పాఠ్య నోటు పుస్తకాలు ఉచితంగా అందిస్తామన్నారు

# జిల్లా ఆసుపత్రిలో కలకలం రేపుతున్న బైక్‌ల చోరీలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో బైకుల చోరీలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల వ్యవధిలో మూడు బైకులు చోరీ జరగడంతో బాధితులు లబోదిబో మంటున్నారు. చోరీలపై బాధితులు టూటౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. పిటిఎం మండలం, పులికల్లు పంచాయతీ, మద్దయ్యగారిపల్లికి చెందిన కే. సురేష్ బాబు తన భార్య ప్రతి వన్నపులతో బాధపడుతుండగా మంగళవారం అర్ధరాత్రి లో తీసుకొని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి వచ్చాడు. ఆస్పత్రి అత్యవసర విభాగం ముందర బైక్ నిలిపి మాటర్నిటీ వార్డుకు వెళ్ళాడు. తెల్లవారిసరికి బైక్ చోరీకి గురి కావడంతో బాధితుడు లబోదిబోమని పోలీసులను ఆశ్రయించాడు. రెండు రోజుల క్రితం క్యాంటీన్ సమీపంలో నిలిపిన పెషేంట్ రమణ బైకును దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ విషయమై బాధితుడు ఆసుపత్రి సెక్యూరిటీ హెడ్కు ఫిర్యాదు చేశాడు. అదే రోజే రామసముద్రం మండలం నుంచి వచ్చిన చంద్ర శేఖర్ బైకును దొంగలు ఎట్టుకెళ్లారు. మూడు బైకుల చోరీలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాకా జిల్లా ఆస్పత్రిలో వరుసగా బైకుల చోరీలు జరుగుతుడంతో ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండర్లు బెంబేలెత్తుతున్నారు.

# నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు నిమ్మనపల్లె ఎస్సై లోకేశ్ రెడ్డి తెలిపారు. రాచవేటివారిపల్లెకు చెందిన పిల్లి రాజు (24) అక్రమంగా 15 లీటర్ల నాటుసారాను విక్రయిస్తు న్నట్లు సమాచారం అందడంతో దాడులు చేశారు. ఇందులో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.



# చట్టం ముందు అందరూ సమానులే

## ఎన్నికల నిబంధనను అతిక్రమిస్తే కఠిన చర్యలు

## రాయచోటి డిఎస్పి రామచంద్రరావు



గాలివీడు. మేజర్‌న్యూస్ : చట్టానికి అందరూ సమానులేనని ధనిక పేద అనే తారతమ్యం ఉండదని దానికి అందరూ లోబడే నడుచుకోవాలని రాయ చోటి డిఎస్పి రామచంద్రరావు పేర్కొన్నారు. ఆయన బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగిన సాధన ఎన్నికలలో అందరి సహకారంతో మండలంలో సాధారణ ఎన్నికలు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారని అలాగే జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజు వరకు కూడా అందరూ సమన్వయంతో వ్యవ హరించాలని సూచించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని గ్రామాలలో పార్టీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే వ్యవహారాలు చేయరాదని హెచ్చరించారు. కక్షలకు కార్యన్నాలకు వెళితే మీ జీవితాలు ప్రమాదంలో పడ తాయని తెలిపారు. ఎవరు కూడ ప్రజలను రెచ్చగొట్టే వాక్యాలు చేయకూడదని తెలిపారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి గలాటాలకు వెళితే అలాంటి వారిపై కఠినమైన నిబంధనలను అమలు చేయవలసిన పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు. ఇంటి పెద్దలు చేసే తప్పిదాలకు చదువుకుంటున్న వారి పిల్లలు భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని హెచ్చరించారు. జూన్ 4 జరిగే కౌంటింగ్ రోజు ఎవరూ కూడా కౌంటింగ్ కేంద్రాలకు రావద్దని అక్కడ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. అన్ని పార్టీల నాయకులు గెలుపోవటములను సమానంగా స్వీకరించాలని ఎవరు గెలిచిన అందరూ కలిసికట్టుగా మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి సహకరించుకోవాలి అని సూచించారు .ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన గంగాధర బాబు స్థానిక ఎస్సై వెంకటప్రసాద్ ఏఎస్ఐ అంజిరెడ్డి పోలీస్ సిబ్బంది ,ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో ఇంటర్‌కు ప్రవేశాలు

## గ్రామాల్లో పర్యటించిన ఉపాధ్యాయ బృందం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: వచ్చే జూన్ 1వ తేదీ నుంచి మండల కేంద్రమైన రాజుపాళెంలోని జడ్పీ హైస్కూల్లో ఇంటర్ కో- ఎడ్యుకేషన్ విద్యను ప్రారంభిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జి. ఆర్ వేలాంగ్ కుమార్ తెలిపారు. బుధవారం ఉపాధ్యాయుల బృందం గ్రామాల్లో పర్యటించారు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కలిసి రాజుపాళెంలోని ప్రభుత్వ ఇంటర్ కాలేజీలో ప్రవేశం పొందాలన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 40 సీట్లు సిఇసి 40 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. పీజీ చేసిన ఉపాధ్యా య బృందంచే మంచి బోధన అందిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిం చారు. ఇంటర్ కళాశాలకు అన్ని అంగులతో కూడిన భవనాలను నిర్మించి నట్లు తెలిపారు. ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించేందుకు బాగా కృషి చేస్తామన్నారు ఈ అవకాశాన్ని పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు స్వచ్ఛమైన మినరల్ వాటర్ పాఠ్య నోటు పుస్తకాలు ఉచితంగా అందిస్తామన్నారు

# బాలిక అదృశ్యం...కేసు నమోదు..

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండలంలోని పాత ములకల చెరువు పంచాయతీ దందువారిపల్లికి చెందిన మధు కుమార్తె(17) ఈ నెల 4వ తేదీన ఇంటి నుండి బజారుకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయిం దని అయితే బాలిక పదవ తరగతి చదివి ఇంటి వద్ద ఉండేదని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు.

# ఖరీఫ్ లో సాగుచేసే పంటకు వేరు శనగ కాయలు మంజూరు




ముద్దనూరు, మేజర్‌న్యూస్: వేరు శనగ పంట సాగు చేసే రైతు లకు 40 శాతం రాయితీ తో అందు బాటులో ఉన్నాయి మండలం లోని ఆయా రెవెన్యూ గ్రామాల్లో ఖరీఫ్ లో సాగుచేసే వేరుశనగ పంటకు సంబంధించి 40 శాతం రాయితీ తో వేరుశనగ కాయలను పంపిణీ చేసేం దుకు 80 క్వింటాలు మండలానికి మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దనూరు మండలానికి 80 క్వింటాలు ఉన్నతా ధికారులు మంజూరు చేసారని తెలిపారు.ఇందులో కదిరి - 6(కె - 6) , టి.సి.జి. యస్.1694 రకానికి సంబంధించి న వేరుశనగ కాయలు క్వింటాల్ పూర్తి ధర 9500/-రూపాయలు కాగా ఇందులో 3800/-రాయితీ పోగా రైతు వాటా 5700/-చెల్లించాలి అని తెలిపారు. అలాగే కదిరి లేపాక్షి -1812 రకం వేరుశనగ కాయలు క్వింటాల్ పూర్తి ధర 8700/-రూపాయలు కాగా 3480/- రాయితీ పోగా రైతు వాటా 5220/- రూపాయలు చెల్లించాలని తెలిపారు.పంట సాగు చేసే రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.వేరు శనగ కాయలు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట సాగు చేయాలని కోరారు.ఒక రైతు కు గరిష్టంగా 3 బస్తాలు అనగా 90 కిలోలు వేరు శనగ కాయలు 40 శాతం రాయితీ తో అందిస్తామని తెలిపారు.కావున ఆయా గ్రామాల్లో విత్తన వేరుశెనగ కాయలు కావాల్సిన రైతులు ఆర్బికే ల్లో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తదుపరి విత్తనకాయలు పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రతి రైతు తమ ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తకం, మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్లాలని కోరారు.

# అండగా ఉంటాం..

మొదటిపేజీ తరువాయి



నాయకులను ,దాడులు చేసిన వారిని ఒక్కరిని అయినా రిమాండ్ కి పంపారా అని ఆయన ప్రశ్నించారు.ప్రతి చర్య కు ఒక సమయం ఉంటుందని తప్పు చేసిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు.ఓటమి భయంతో వైసిపి వారు దాడులు చేస్తే టిడిపి వారిపై చర్యలు తీసుకోవడం బాధాకరం అన్నారు.ప్రతి టిడిపి కుటుంబ సభ్యుని కి అండగా నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. పుల్లంపేట మండలంలో వైసిపి వారు టిడిపి పై అనేక దాడులు చేశారని మరి ఒక్కరిని కూడా ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే ప్రతి ఒక్కరికి సమాధానం లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కె.వెంకటసుబ్బయ్య యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కేశినేని నారాయణ నాయుడు, దేవరకొండ నరసింహులు, సురేంద్ర రెడ్డి, కేతరాజుపల్లి పి.వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ కొత్తపేట శివ, పుత్తవారిపల్లు సర్పంచ్ సుబ్రమణ్యం, యానాది, ఎగువరెడ్డిపల్లి వెంకటరమణ, వత్తలూరు మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, సిద్ధవటం చిన్న, నాగరాజు ఇంకా పలువురు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజా రామమోహన్ రాయ్ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్: స్థానిక జెవివి కార్యాలయం ఆవరణలో రాజా రామమోహన్ రాయ్ జయంతి వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా జింకా సుబ్రమణ్యం ప్రముఖ కవి, రచయిత, సాహితీవేత్త జయంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు.ఆయన బెంగాల్లో రాధనగర్‌లో జన్మించారు. ఆయన తండ్రి రమాకాంత్, తల్లి తరణి. తండ్రి వైష్ణవ బ్రాహ్మణుడు, తల్లి శాక్తేయ మాత శక్తిని కొలిచే ఆరాధ్యురాలు. విద్యాభ్యాసం తర్వాత వడ్డీ వ్యాపారం చేసి, తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ లో ఉద్యోగిగా పనిచేసారు. తల్లితండ్రులు ఇరువురు వేర్వేరు మతాల వల్ల, మతాలను క్షుణ్ణంగా తెలుకొని సంస్కరించే దానికి భాషలు సంస్కృతం, అరబ్బీ, ఫ్రెంచ్ పారసి, ఇంగ్లీష్, బెంగాలీ చదివారు. సంస్కృతంలోని ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు చదువు, దేవాలయాల్లో పూజరులు చేసే విగ్రహారాధనను ఖండించారు. ఆయనకు హ్యూమన్ ఆఫ్ న్యూ ఏజ్" బిరుదుతో సత్కరించారు. ఆయన బాల్య వివాహాలు, సతీసహగమనం వ్యతిరేకించారు. బ్రహ్మ సమాజ్ స్థాపించి స్త్రీలకు, బాలికలకు విద్యాభ్యాసం అవసరమని ప్రోత్సహించారు. వితంతువుల పునర్వివాహం కొరకు గొప్ప సంస్కరణ తెచ్చారు. చివరిగా ఆయ న ఇంగ్లాండ్‌లోని బ్రిస్టల్ లో 1833 సంవత్సరంలో మరణించారు.ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు, ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, అల్లబాకాష్ టీచర్, యువ వాలంటీర్లు అక్షయ, హాసిని, తేజ, భరత్, సమ్మర్ క్లాసెస్ విద్యార్థులు పాల్గొని పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు సమర్పించారు.

# ప్రాణాలు కాపాడి... శభాష్ అనిపించుకున్న ఎస్.ఐ.



ములకలచెరువు,మేజర్ న్యూస్,మే 22: ములకలచెరువు మండలంలో మంగళవారం రాత్రి పత్తికోట పంచాయితీ, ఎర్రంరెడ్డిగారి పల్లెకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు శ్రీనివాసులు(45) బి.కొత్తకోటలో భవన నిర్మాణం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలోని పెద్దపాల్యం సమీపంలోఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం శ్రీనివాసులు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో రోడ్డుపై పడి ఉన్న బాధితుడిని స్థానికులు గుర్తించి ములకలచెరువు పోలీసులకు సమాచారం అందించారు. హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ తిప్పేస్వామి చేరుకుని కాళ్లు విరిగి రక్తపు మడుగులో పడి ఉన్న శ్రీనివాసులను గుర్తించి 108కు సమా చారం అందించారు. వాహనం అందుబాటులో లేదని రావడానికి గంట ఆలస్యం అవుతుందని సమాధానం చెప్పడంతో ఎస్సై స్పందించి తన పోలీసు వాహనంలోనే క్షతగాత్రున్ని చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి, అత్యవసర విభాగంలో మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణా పాయం తప్పి బాధితుడు కోలుకుంటూ ఉన్నాడు. కాగా ప్రాణాలను కాపాడి మానవత్వం చాటుకున్న ఎస్ఐ తిప్పేస్వామిని స్థానికులు వైద్యులు బాధితుని కుటుంబ సభ్యులు అభినందించి ఎస్సై సేవలను కొనియాడారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు.

## ఓంకారేశ్వరుని దర్శించుకున్న రాచమల్లు కుటుంబ సభ్యులు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన ప్రముఖ ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన నర్మదా నది తీరాన వెలసిన ఓంకారేశ్వరుని దర్శించుకుని పూజలు నిర్వహించిన ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సతీమణి జి. రాచమల్లు రమాదేవి, కుమార్తె రాచమల్లు కావ్య పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో అపరిశుభ్రత



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి పంచాయతీ అధికా రూలు అపరిశుభ్రత పంచాయతీలో ఎక్కువగా ఉంటే పట్టించుకునే విధంగా లేరని విమర్శలు ఉన్నాయి సాక్షాత్తు మండల కార్యాల యాల సముదాయంలో అపరిశుభ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పత్రికలలో వార్తలు వస్తున్నా శుభ్రత పైన చర్యలు తీసుకోవడం లేదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలు అపరిశుభ్రత ఎక్కువగా ఉంది అయినప్పటికీ అటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గాని పంచాయతీ అధికారులు కానీ ఆ ప్రాంతంలో పరిశుభ్రత గురించి ఆలోచించిన పాపాన పోలేదు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నిత్యం జన సంచారము తో ఆ ప్రాంతం ఎప్పుడూ ఉంటుంది మండల స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే చిట్వేలి పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రతకు ప్రాముఖ్యం ఇచ్చే విధంగా చేస్తారని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వైభవంగా వెల్లాలలో నరసింహ స్వామి జయంతి

### పల్లకిలో స్వామివారికి గ్రామోత్సవం



రాజుపాళెః,మేజర్ న్యూస్: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి దేవస్థానం ఆవరణంలోని అతి పురాతన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జయంతి ఉత్సవాలు బుధవారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం లక్ష్మీదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో కూర్చుండబెట్టి గ్రామోత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాలు దేవస్థానం పరివారం వెంటరాగా భక్తులు గోవింద నామస్మరణతో నరసింహ స్వామివారి ఉత్సవంలో పాలు పంచుకున్నారు. శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగం గా ఉదయం సతి సమేతంగా శ్రీచెన్నకేశవ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. రాత్రి హనుమత్ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. స్వామి వారి గ్రామోత్సవం వెల్లాలలో వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వర రెడ్డి ఈవో బి.వి నరసయ్య సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## అల్లరిమూకల అణచివేతకు ప్రత్యేక బృందాలు



రాజంపేట, మేజర్ న్యూస్ అసలే ఎన్నికల వాతావరణం.. ఓట్ల లెక్కింపు అనంతరం అల్లర్లు జరిగే అవకాశం ఉందన్న ఇంటిలిజెన్సీ హెచ్చరికలతో పోలీసులు కార్డెన్ సెర్చ్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పోలీసులందరూ స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మాక్‌డ్రిల్‌కు భారీగా హాజరయ్యారు. ఆ హడావుడిని అక్కడ దృశ్యాన్ని చూసి ఏం జరిగిందని ఏం జరుగుతుందన్న గుబులు స్థానికుల్లో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల్లో, సిబ్బందిలో నెలకొంది. చివరకు పోలీసులు నిర్వహించిన మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ అని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు హింసాత్మక చర్యలు చోటు చేసుకున్న అల్లర్లు చేస్తున్న సమయాల్లో పోలీసులు ఎలా స్పందించాలి ?జన సమూహాలను ఎలా నియంత్రించాలి ?అనే అంశాలను డెమో ద్వారా ప్రదర్శించారు .కార్యక్రమాన్ని పరిశీలించిన డి.ఎస్.పి చైతన్య మాట్లాడుతూ శాంతి పద్ధతులకు విగాసం కలిగిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరి ముఖం అణచివేసేందుకు అత్యవసర సమయాల్లో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నూరు సిఐ రవీంద్ర నాథ్, పట్టణ మన్నూరు పోలీస్ స్టేషన్ లోని పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో పోలీసుల మాక్ డ్రిల్



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగులో పోలీసుల మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించామని ఏఎస్పీ వెంకట్ రాముడు అన్నారు బుధవారం అడిషనల్ ఎస్పీ వెంకట్రాముడు ఆధ్వర్యంలో పోలీసుల మాక్ డ్రిల్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఒకవేళ జరిగితే వారిని ఎలా చదరగొట్టాలి అల్లరి మొగులను ఎలా అదుపు చేయాలి స్వభావంతో వాయు గోలీలు ప్రయోగించడం తదితర అంశాలను చూపించారు సార్వత్రిక ఎన్నికలు 2024 కౌంటింగ్ నైవేద్యంలో పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతను పరిరక్షించడమే ధ్యేయంగా వైఎస్సార్ జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు ప్రొఫెషనరీ డీఎస్పీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రుజువు పోలీసు సిబ్బంది బుధవారం పాత బస్టాండ్ లోని పోలీస్ సిబ్బందితో మా బాపరేషన్ మాకు డ్రిల్ నిర్వహించారు ఏదైనా అవార్జీని సంఘటనలు జరిగిన హింసాత్మక చర్యలకు పాల్పడిన ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదట వార్నింగ్ ఇచ్చుట ఇది వినకపోతే మేజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ ప్లాటి చార్జి ఆ తర్వాత ఫైరింగ్ అప్పటికి పరిస్థితి అదుపులోకి ఫైరింగ్ చేయుట వంటివి దుమ్మి ద్వారా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆనంద్ జమ్మలమడుగు అర్బన్ సీఐ కరుణాకర్ రూరల్ సిఐ గోపాల్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

## వీధి కుక్కల దాడిలో జింకకు గాయాలు



వేముల. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం వేములలోని మాజీ ఎంపీపీ వడ్డారపు ఓబయ్య తోట దగ్గర బుధవారం జింకపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఇది గమనించిన ఓబయ్య తన తోటలోని కూలీలతో కుక్కలను తరిమి గాయాలతో పడి ఉన్న జింకను రక్షించడం జరిగింది. అనంతరం వారు ఈ విషయాన్నీ వేంపల్లి రేంజ్ పారెస్ట్ బీట్ అధికారి మధు కు తెలపగా వారు వచ్చి దానికి వేముల పశు వైద్యశాల లో ప్రథమ చికిత్స అందించి వేంపల్లి కి తీసుకెళ్లడం జరిగింది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### బద్వేలు రూరల్ ఎస్సై రవికుమార్



బద్వేలు రూరల్ మేజర్ న్యూస్:ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కలిగించే భద్రతలకు విఘాతం కల్పించే ఏ తరహా చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధానంగా ఎన్నికల అనంతరం పాత కక్షలు మనసు లో పెట్టుకొని అల్లర్లకు పాల్పడితే చట్టబద్ధమైన కేసులు ఎదుర్కోవలసి వస్తుందని బద్వేలు రూరల్ ఎస్సై రవికుమార్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా బద్వేలు రూరల్ పరిధిలోని ఉత్పత్తివారి పల్లె అట్లూరు మండలంలోని కమలకూరు తదితర గ్రామాలలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామస్థాయిలో అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా ప్రజలు సంశమనం వహించాలని తాత్కాలిక ఆవేశాలకు గురై అల్లర్లకు పాల్పడితే సుదీర్ఘకాలం కోర్టుల చుట్టూ తిరగవలసి ఉంటుందని పోలీసులు నుంచి గట్టి ప్రతిఘటనను ఎదుర్కొనవలసి ఉంటుందని హెచ్చరించారు జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యేంతవరకు పరస్పర దూషణలకు దాడులకు అల్లర్లకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఒక్కసారి ఎన్నికలకు సంబంధించిన అంశంపై కేసు నమోదు చేయబడితే సుదీర్ఘకాలం ఆ పరిణామాలు వెంటాడుతాయని ఆయన పేర్కొన్నారు అనంతరం అట్లూరు ఎస్సై తో కలసి స్థానికంగా పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు రూరల్ అట్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## మిట్స్ కళాశాలలో ఘనంగా హెచ్‌ఆర్ దినోత్సవం



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్ళు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో అంతర్జాతీయ (హెచ్‌ఆర్) దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాలలోని ఎం.బి.ఏ విద్యార్థులకు ఈ రోజు యొక్క గొప్పదనం గురించి వివరించేందుకు ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు కళాశాల ఎం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ శ్రీమంత బసు మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ షేపింగ్ ది న్యూ ఫ్యూచర్ అని,ఇందులో సమగ్రమైన,అంగీకరించే మరియు స్థిరమైన పని భవిష్యత్తును నడిపించడంలో ప్రతి హెచ్‌ఆర్ యొక్క కీలక పాత్ర గురించి మనం తెలుసుకోవాలన్నారు. ఒక సంస్థలోని ఉద్యోగులు ఎదగడానికి మరియు వారు అభివృద్ధి చెందడానికి పని వాతావరణాన్ని సృష్టించే ప్రధాన వ్యక్తి ఒక హెచ్‌ఆర్ అని అన్నారు. హెచ్‌ఆర్ నిపుణులు ఉద్యోగుల నియామకం నుండి ఆఫ్ బోర్డింగ్ వరకు సున్నితమైన అనుభవాన్ని కలిగి ఉండేలా చేయడానికి వారు చేసే ప్రతి పని చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి వీటిని గ్రహించాలని ఆయన అన్నారు. ఏ వ్యాపారాన్నయినా విజయవంతం చేయడానికి హెచ్‌ఆర్ నిపుణులు తమ సంస్థాగత మరియు ఉద్యోగి అవసరాలు రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేస్తారో విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. కావున హెచ్‌ఆర్ ప్రొఫెషనల్ పాత్ర సంస్థపై ఎక్కువ ప్రభావం చూపుతుంది కాబట్టి,ఈ అంతర్జాతీయ హెచ్‌ఆర్ డే అనేది హెచ్‌ఆర్ నిపుణులును ఒకచోట చేరి వారిలో కీలకమైన హెచ్‌ఆర్ ట్రెండ్‌ల గురించి తెలుపుటకు,ఒక సంస్థ విజయవంతం కావడానికి వ్యక్తిగతంగా సహాయపడిన వినూత్న విధానాల గురించి జ్ఞానాన్ని పెంపొందిచడానికి ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశంగా ప్రతి ఒక్క విద్యార్థి భావించాలన్నారు. ఈ కార్యకమంలో ఎం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి,ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మునిసిపల్ వర్కర్ల చేత వ్యవసాయ పనులు

- బట్టబయలైన పిట్టర్ రంగాచారి గుట్టు - పనులకు హాజరు కాకపోతే బూతుల పురాణం షురూ
- మున్సిపాలిటీ బోరు పైపులతో షెడ్డు నిర్మాణం - ఇది పిట్టర్ రంగాచారి అసలు నైజం





మదనపల్లె, మేజర్ న్యూస్ : మునిసిపల్ వర్కర్స్ చేత వ్యవసాయ పనులు చేయించుకుంటున్నాడు ఓ ప్రబుద్ధుడు. వివరాల్లోకి వెళితే మదనపల్లి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం నందు పిట్టరుగా పనిచేస్తున్న రంగాచారి మునిసిపాలిటీ డైలీ వర్కర్స్ సురేషు, శ్రీనుతోపాటు మరో మహిళా చేత తన వ్యవసాయ పొలంలో పని చేయించుకుంటూ దర్జాగా వ్యవహరిస్తున్నాడు. వీరిని నాలుగు నెలల క్రితమే డైలీ లేబర్ కింద విధుల్లోకి తీసుకోవడం విశేషం.వ్యవసాయ పొలంలో పనిచేసే వారికి భోజనాలు, నీళ్లు, సిగరెట్లు, స్నాక్స్, చేర్చడం, వర్కర్లను తీసుకురావడం,వదిలిపెట్టడం, వంటి పనులను వేంపల్లి హెడ్ వాటర్ వర్క్సులో విధులు నిర్వహిస్తున్న సిద్ధారెడ్డికి అప్పగించాడు. మస్టర్ నందు అటెండెన్స్ వేయకుండా టమోటా చెట్లలలో కట్టెలు నాటడం, చెట్లకు నీళ్లు పట్టడం వంటి పనులు చేస్తూ అడ్డంగా దొరికిపోయారు.ఆయన చెప్పినట్లు చేయకపోతే తమను విధుల నుంచి తొలగిస్తారని భయంతో ఆయన వ్యవసాయ పొలంలో పనులు చేయాల్సి వస్తుందని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన తిట్టే భూతల పురాణం తట్టుకోవడం కన్నా ఇక్కడికి వచ్చి పనులు చేయడమే ఉత్తమమని భావించి వచ్చినట్లు వారు తెలిపారు.అక్కడ పనికి హాజరైతే మస్టర్ నందు విధులకు హాజరైనట్లు మరుసటి రోజు ప్రజెంట్ వేయిస్తారు. ఇక్కడ పనిచేసినందుకు అదనంగా 500 ఇస్తానని చెప్పడంతో ఇక్కడ పని చేస్తున్నామని, లేకుంటే మద్యం సేవించి మమ్మల్ని బూతులతో తిట్టడమే కాకుండా విధుల నుంచి తొలగస్తారని భయపడుతూ తీవ్ర ఎండను సైతం లెక్కచేయకుండా పని చేస్తున్నట్లు తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు పనిచేస్తూ మీడియాకు అడ్డంగా దొరికిన డైలీ లేబర్లు.గత ఏడాదిగా గుట్టు చప్పుడు కాకుండా వర్కర్ల చేత తన వ్యవసాయ పొలంలో పనులు చేయించుకుంటున్నాడు రంగాచారి. వ్యవసాయ పొలంలో పనిచేసిన వారికి విధులకు మినహాయింపు,హాజరు కాకపోయినా ప్ర జెంట్ వేసి వారికి అండగా నిలుస్తున్నాడు.మిగిలిన వర్కర్లకి పగలు రాత్రి విధు లు నిర్వహించాలని హుకం జారీ చేస్తున్నాడు.పగలు రాత్రి విధులు నిర్వహించ లేమంటూ లబోదిబోమని మొత్తుకున్న జాలి చూపకుండా సైకోలా రంగాచారి వ్యవహరిస్తున్నాడని వారు వెల్లడించారు.పైగా మద్యం సేవించి బూతుల పురా ణం, ఇంతే కాదండోయ్ మున్సిపాలిటీకి సంబంధించిన 30కి పైగా బోరు పైపులతో తన వ్యవసాయ పొలం వద్ద షెడ్ నిర్మాణం ఏర్పరచుకున్నాడు. బోనసుగా తన నీటి బోర్లలో మున్సిపాలిటీ మోటార్లతోనే పబ్బం గడుపుకుంటు న్నాడు. ఆయన అవినీతి ఏ.ఈ పూర్తిగా సహకరిస్తున్నట్లు సమాచారం.ఈ విష యంపై ఆయనను వివరణ కోరగా కమిషనర్ ప్రమీలకే కాదు, ఆమె పైఅధికా రులకు చెప్పుకోండి నన్నేమి చేయలేరంటూ రంగాచారి బీరాలు పలకడం శోచనీయం. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మునిసిపాలిటీలో ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్న రంగాచారిపై చర్యలు తీసుకోవాలని మునిసిపల్ వర్కర్లతోపాటు పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజల బధ్రత కోసమే కార్డన్ సెర్చ్

### వేంపల్లె సీఐ చాంద్ బాషా



వేంపల్లె మేజర్న్యూస్: ప్రజల బధ్రత కోసమే సమస్యాత్మక గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వెల్లడించారు. బుధవారం రామిరెడ్డిపల్లి, కత్తులూరు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉందని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చామని తెలిపారు. అలాగే గ్రామాల్లోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల విడుదలతో గ్రామాలలో ఎటువంటి అల్లర్లు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ద్వారా గ్రామీణులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించా రు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరిగితే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బాలసాహిత్యం విజ్ఞానానికి సోపానం

ప్రొద్దుటూరు మేజర్న్యూస్: బాలలు, బాలలపుస్తకాలను అవగాహన చేసుకుంటూ చదవాలని బాలసాహిత్యం విజ్ఞానానికి సోపానమని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత డి.కె.చదువులబాబు అభిప్రాయపడ్డారు. పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరానికి బుధవారం ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె.చదువుల బాబు విచ్చేసి విద్యార్థులకు బాలసాహిత్య పుస్తకాల ఔన్నత్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలసాహిత్య పుస్తకాలు చదవడం వల్ల,కథలు వినడం వల్ల శ్రవణం, భాషణం,పఠణం,లేఖనం సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయని,పిల్లలకు లోకజ్ఞానం,మంచీచెడు విచక్షణ, నైతిక విలువలు,లక్ష్య సాధన లక్షణాలు పెంపొందుతాయని, పిల్లల మానసిక పరిపక్వతకు పుస్తకాలు తోడ్పడుతాయని అభిప్రాయపడ్డారు.నమ్మకం, ఎలుగు బంటి -సింహం కథలను ఉదాహరణలతో సవివరంగా విద్యార్థులకు చెప్పారు. గ్రంథాలయం నందు నిర్వహించే వేసవి శిక్షణా శిబిరం విద్యార్థులకు విజ్ఞానం, వినోదం, ఆట, పాట నాట్యం, చిత్రలేఖనం వంటి సృజనాత్మకత అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తూ విరామ సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. చివరగా విద్యార్థులకు చాడ మునిరెడ్డి బోర్డుపై సుమతీ శతకం పద్యమును మరియు అర్థము, భావము చదివించి చెప్పించి వివరించారు. అలాగే స్పోకెన్ ఇంగ్లీష్ మాస్టర్ పవన్ కళ్యాణ్, విద్యార్థుల చేత ఇంగ్లీష్ కాన్వర్జేషన్ను ప్రాక్టీస్ చేయిం చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి టీ తిరుపతమ్మ ,హెల్పర్ నాగలక్ష్మి దేవి , కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చదువుల బాబు ,స్పోకెన్ ఇంగ్లీష్ మాస్టర్ పవన్ కళ్యాణ్ ,చాడా మునిశేఖరరెడ్డి, చంద్రశేఖర రావుకు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## పాత సంగటి పల్లెలో నాకాబంది



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ : పెండ్లిమర్రి మండలంలో ఫ్యాక్షన్ గ్రామమైన పాత సంగటి పల్లెలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఎన్నికల ఫలితాల రోజు గ్రామంలో సమస్యలు సృష్టించే వారికి, రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల కౌంటింగ్ రోజు ఎవరి ఇళ్లలో వాళ్ళు ఉండాలని, వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకోవడం, టపాసులు కాల్చడం వంటి కార్యక్రమాలు నిషిద్ధమన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ నాగరాజు, ఎస్సై హరిప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త రాజారామమోహనాయ్

ప్రొద్దుటూరు మేజర్న్యూస్: పౌరగ్రంథాలయశాఖ ఆదేశాల మేరకు స్థానిక బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మన్సిపల్ హైస్కూల్ నందు బుధవారం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో 29 మంది విద్యార్థులు హాజరయ్యారు రచయిత జింకా సుబ్రమణ్యం ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.రాజారామ మోహన్ రాయ్ జయంతి సందర్భంగా ఆయన విద్యార్థుల తో మాట్లాడుతూ రాజారామమోహన్ రాయ్ బాల్యా వివాహాల ను సతీసహగమనాన్ని వ్యతిరేకించి రూపు మాపిన గొప్పవ్యక్తి యేకాదు, మహాశక్తియని ఆయన మానవజాతికి అవసరమైన అన్నిరంగాలలోను పరిశీలన జరిపివివిధ విక్రేతనా సంస్కార భావాల నుఅందించినమేధావి యన్నారు. విశ్రాంత వైమానికదళ ఎ.ఇ వెంకట కొండయ్య విద్యర్థులకు గ్రామర్ను బోధించారు ఉపాధ్యాయురాలు నిర్మలజ్యోతివిద్యార్థులకు మహాభార తంలో చిన్న కథలను వివరించి చెప్పారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెజ్ హైస్కూల్ సిబ్బంది చెంద్రాయుడు,సారమ్మ లు పాల్గొన్నారు.

# మూడవసారి మోడీ ప్రధాని కావడం తథ్యం



చిట్వేలి మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం వ్యక్తిగత పనుల కోసం చిట్వేలి ప్రాంతానికి వచ్చిన బిజెపి ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అలాగే దేశంలో తిరుగులేని నాయకుడిగా పరిపాలనలో ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి గత పది సంవత్సరాలపాటు పరిపాలన అందించిన బిజెపి ప్రభుత్వం ప్రజల మద్దతుతో 400 సీట్ల పైకు విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మోడీ మూడవసారి ప్రధాని కావడం తథ్యమని ఆయన తెలియజేశారు ఎన్నో సాహస పీత నిర్ణయాలు తీసుకున్న మోడీ లాంటి బలమైన నాయకుడు దేశానికి అవసరమని ప్రపంచంలో ఈ రోజు భారతదేశానికి ఇంతటి గౌరవం లభిస్తుంది అంటే కచ్చితంగా ఆ ఘనత బిజెపి ప్రభుత్వానికి మోడీ 370 ఆర్టికల్ రద్దు విషయం బిజెపి సాధించిన విజయం అని ఉగ్రవాదులు దేశంలో చొరబడకుండా నేడు ఉగ్రవాద నిర్మూలన జరిగింది అంటే ఆ ఘనత కచ్చితంగా బిజెపి ప్రభుత్వాన్ని దేనిని బిజెపి ముస్లింలకు వ్యతిరేకం కాదని వారి అభివృద్ధి కోసం కూడా అనేక రకాలైనటువంటి చర్యలు తీసుకుంటుందని ఆయన తెలియజేశారు అయోధ్య హిందువులకు అతి పవిత్రము రాముడు పుట్టిన జన్మస్థలం అని మన పురాణాలు గోశిస్తూ ఉన్నాయి అక్కడ రామాలయాన్ని నిర్మించి భారతీయుల ఆత్మ గౌరవ ప్రత్యేకత మోడీ నిలిచారని ఆయన కీర్తించారు రాష్ట్ర ఉమ్మడి కూటమి విజయంలో చిన్నమ్మ గా పిలవబడే పురందేశ్వరి పార్టీ నాయకత్వాన్ని ఏకతాటిపై నడిపించ కుటమిలోని మిగతా పార్టీలతో సమన్వయం చూసుకుంటూ ఆంధ్రప్రదేశ్లో కూటమి విజయానికి బిజెపి రాష్ట్ర నాయకత్వం కృషి ఎంతో ఉందని నేను చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



రాజంపేట, మేజర్‌న్యూస్ : అన్నదానం మహాదానమని బిజెపి నాయకులు పోతుకుంట రమేష్ నాయుడు తెలియజేశారు. బుధవారం రాజంపేట లోని పాత బస్టాండ్ కూడలి నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట మరియు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు తల్లి పోతుగుంట లక్ష్మమ్మ వర్ధంతి, లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం ఒక పవిత్ర కార్యక్రమమని ,ఒక శ్రీమంతుడు చనిపోతే వాని విగ్రహాన్ని పెట్టి దండ వేసే దానికన్నా ఆకలిగున్న ఒక పేదవానికి విస్తరాకు వేసి అన్నం పెట్టడం ఎంతో పుణ్య కార్యక్రమమని, ఎటువంటి పుణ్య కార్యక్రమం చేయడంలో విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా వారి జన్మదినోత్సవము లేదా వారి తల్లి తండ్రుల పుట్టినరోజు లేదా పెళ్లిరోజు లేదా వర్ధంతిలో ఓకరోజు పేద ప్రజలకు అన్నదానం కానీ వస్త్ర దానం కానీ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే సమాజానికి ఎంతో కొంత తోడ్పడినట్లు అవుతుందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు టి హరి ప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, జీకే నాగరాజు, లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్య వెంకటసుబ్బయ్య, షేక్ అబ్దుల్లా ,మద్దిపట్ల రామకృష్ణ నాయుడు, మారత వెంకటసుబ్బయ్య, వై సుబ్రహ్మణ్యం రాజు, దండే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి

### ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: విద్యా చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని, ప్రయివేటు విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని జిఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డిఎం ఓబులేసు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ సిద్దిక్‌లు డిమాండ్ చేశారు బుధవారం నగరంలోని ఆ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు జిల్లాలో నారాయణ, చైతన్య మరికొన్ని కార్పొరేట్ ఇంటర్నేషనల్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు జరపడం అన్యాయమ న్నారు అదేవిధంగా జిల్లాలో ఒకటి రెండు బ్రాంచ్ లకు పర్మిషన్లు తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచ్ లు నడుపుతున్నారని ఆరోపించారు ఒక తరగతికి పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలను 10 వేల నుంచి 15 వేల రూపాయల వరకు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యులు అమ్ముతున్నారని మండి పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూ దదని ఆ నిబంధనలున్న ఖాతరు చేయకుండా కార్పొరేట్ విద్యా సంస్థలు తుంగలో తొక్కుతున్నాయని ధ్వజమెత్తారు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వసూలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా సి బ్యాచ్, ఐకాన్, ఐపీఎల్, సెమీ రెసిడెన్షియల్, ఒలంపియాడు, టెక్నో, ఎంపీఎల్ ఇలా రకరకాల పేర్లు పెట్టి ఒక్కో గ్రూప్‌కి ఒక్కొక్క ఫీజు చొప్పున విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు తక్షణమే జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థల పర్యవేక్షణకు ఒక అధికారిని నియమించి విద్యాసంస్థల అన్ని సందర్శించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపైన అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలను వేల రూపాయలు వసూలు చేస్తున్న విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరారు అనుమతులు లేకుండా ఇంటర్నేషనల్ బ్రాంచ్ ఏర్పాటుచేసుకొని నడుపుతున్న విద్యాసంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకొని విద్యార్థుల తల్లితండ్రులను ఫీజుల దోపిడీ నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో జిఆర్ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదుపై సర్వే

### మే 1 నుంచి జూన్ 9 వరకు కొనసాగింపు
### సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదు



వేంపల్లె, మేజర్‌న్యూస్: సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదు కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు భవిత దివ్యాంగ కేంద్రం ఐఈఆర్టీ యశోద తెలిపారు. బుధవారం మండలంలోని ఆయా అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, ఆశా కార్యకర్తలను సంప్రదించి వివరాలు సేకరించారు. మే 1 నుంచి జూన్ 9 వరకు దాదాపు 40 రోజుల పాటు దివ్యాంగ చిన్నారులు పాఠశాలలో నమోదుపై సర్వే కొనసాగుతుందని ఎంఐఓ-1 జాఫర్ సాదిక్ వెల్లడించారు. అలాగే కొందరు అవగాహన లేని కారణంగా ఇంటి వద్దే దివ్యాంగ చిన్నారులను ఉంచుకొన్నారని, వారిని గుర్తించి సమగ్ర శిక్ష ద్వారా అందుతున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించాలని ఎంఐఓ-2 స్టాలిన్ ఐజాక్ సూచించారు. భవిత దివ్యాంగుల కేంద్రం ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ సుజాత, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య చైతన్య సాహితీమూర్తి కేతు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: తెలుగు సాహితీ లోకంలో కథకునిగా, నవల కారునిగా, నాటక కర్తగా, పరిశోధకునిగా, సంపాదకునిగా, నిరంతర సృజనశీలిగా, నిత్య చైతన్య సాహితీమూర్తిగా కేతు విశ్వనాథ రెడ్డి తన సాహిత్య ప్రస్థానాన్ని కొనసాగించారని యోగి వేమన పాలక మండలి సభ్యులు, వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి మొదటి వర్ధంతిని పురస్కరించుకొని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు ఆధ్వర్యంలో బుధవారం ఆయన సంస్మరణ సభను నిర్వహించింది. తొలుత ఆచార్య కేతు చిత్రపటానికి పూలమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘంతో కలసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా గ్రామ నామాలను ఆయా గ్రామాల్లో ఉన్న జీవన విధానాన్ని నిశితంగా పరిశీలించి గొప్ప పరిశోధనచేసి కేతు పలువురి ప్రశంసలందుకొన్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డా॥ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ తాను పుట్టిన నేలకు తన చుట్టూ పెరిగిన సమాజానికి గొంతుకగా మారి రాయలసీమ కథకు చుక్కానిగా నిలిచారని, ఆయన కథలు దీన, దళిత శ్రామిక వర్గాల ప్రతినిధిగా నిలిచారని అన్నారు. రాయలసీమ టూరిజం సంస్థ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు మాట్లాడుతూ కేతు తన కథల్లో చెప్పదలచుకొన్న అంశాన్ని సూటిగా, స్పష్టంగా చెబుతారని ఆయన నిజ జీవితంలో కూడా ఎవరు ఏమనుకొన్నా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతారని చెప్పి ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొన్నారు. డా. వెల్లాల వేంకటేశ్వరాచారి మాట్లాడుతూ కొడవటిగంటి కుటుంబరావు సాహిత్యాన్ని అనేక భాగాలుగా విభజించి తను సంపాదకునిగా సారథ్యం వహించి సంపాదకత్వానికే ఒక నూతన ఒరవడిని సృష్టించాడని అన్నారు. ప్రసిద్ధ రంగస్థల నటుడు మధు మాట్లాడుతూ కేతు సార్వత్రిక విశ్వ విద్యాలయంలో తెలుగు భాషా సాహిత్యాలకు చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో మూల అయ్యవారు రెడ్డి, డేవిడ్, గొబ్బూరి కోటేశ్వరరావు, విజయ్, సతీష్, బాబు, జ్యోతి జార్జి తదితరులు పాల్గొన్నారు.

# అడల్ట్ వాక్సిన్ పూర్తి చేయాలి

### వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారి డాక్టర్ ఉమమహేశ్వర రావు



వేంపల్లె మేజర్‌న్యూస్: ఆయా సచివాలయాల పరిధిలో నిర్దేశించిన అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ ఏ. ఉమమహేశ్వర రావు ఆదేశించారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం, అలాగే పాత గర్ల్స్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందికి తగిన సలహాలు సూచనలు చేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి, సిహెచ్ఓలు మునిరెడ్డి, వెంకటరత్నం, సూపర్ వైజర్లు ఫక్రుద్దీన్, అరుణాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట కవిత్వాన్ని ఆవిష్కరించిన వేటూరి

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: వేటూరి సుందర రామమూర్తి అత్యంత ప్రతిభావంతుడైన కవియని, తెలుగు సినిమా పాటల్లో ఆయన విశిష్టమైన కవిత్వాన్ని పండించారని, సినిమా పాటల్లో ఆయన రాసినంత గొప్ప కవిత్వం మరొకరు రాయలేదని ఆచార్య మూల మల్లికార్జురెడ్డి అన్నారు. వేటూరి వర్ధంతిని పురస్కరించుకొని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వేటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వేటూరి కే విశ్వనాథ్ దర్శకత్వంలో ఓ సీత కథ ద్వారా సినిమా రంగానికి పరిచయమై వేలాది పాటలు రాసి గొప్ప కీర్తి నార్జించారన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పదాల పొందికలోను, భావుకతలోను ఆయన పాటలు ఎంతో బాగుంటాయని, సాగర సంగమం, శంకరాభరణం సినిమాల్లో పాటలు ఆయనకు అజరామ రణమైన కీర్తిని తెచ్చాయని అన్నారు. ప్రసిద్ధ రంగస్థలం నటులు ఏ.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ అడవి రాముడు, మల్లెపువ్వు, సిరిసిరిమువ్వ,సప్తపది,సీతాకోకచిలుక, స్వాతిముత్యం, సితార, మేఘసందేశం సినిమాల్లో వేటూరి గొప్ప పాటలు రాశారన్నారు. మరో రంగస్థలనటులు ఏ. గంగయ్య మాట్లాడుతూ వేటూరిని ఆరు నంది పురస్కారాలు వరించాయని, ఆయన మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మందల మురళి,తిప్పలూరు ఓబులేసు, వీరదాసరి ప్రకాశం, జ్యోతి జార్జి, బి. బాలఓబయ్య ఏ.గంగయ్య, తపలిస్ట్ గంగయ్య, టి నారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ కమిటీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వేంపల్లెలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీగా తయారు కావడం శోచనీయమన్నారు. ఈ పథకం కాంగ్రెస్ మానస పథకం అని, కాంగ్రెస్ ప్రభుత్వాలు విజయవంతంగా అమలు చేశాయన్నారు. దురదృష్టవశాత్తు జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ పథకం సరిగా అమలు కావడం లేదన్నారు. నెట్వర్క్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని, దీంతో కరెంటు బిల్లులు కట్టలేక, సిబ్బందికి నెల జీతాలు ఇవ్వలేక, నిర్వహణ ఖర్చులు భరించలేక సతమతమవుతున్నట్లు వివరించారు.

అప్పుల బాధ ఎక్కువై

# రైతు ఆత్మహత్య

## శోక సంద్రంలో చౌదరివారిపల్లె దళిత గ్రామస్తులు



బ్రహ్మంగారిమఠం. మేజర్‌న్యూస్: చదివిన చదువుకు ఉద్యోగం రాకపోవడంతో తండ్రితో కలిసి వ్యవసాయం చేస్తూ ఉండే క్రమంలో వ్యవసాయానికి అప్పులు చేయడం తీర్చలేని పరిస్థితిలో అప్పులు అధికం కావడంతో మనస్థాపానికి గురై సోమవారం పొలం కొరకు అవసరమై తీసుకొచ్చిన గడ్డిమందు ప్రవీణ్ కుమార్ సేవించి ఇంటికి రావడంతో గమనించిన భార్య అనిత, భర్త తల్లి దండ్రులకు విషయం తెలియజేయడంతో పాటు హుటాహుటిన ఓ ప్రైవేటు వాహనం సాయంతో కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కొరకు తిరుపతి సిమ్స్‌కు తీసుకెళ్లడం జరిగిందని మృతుని తండ్రి యం.దేవరాజు పేర్కొన్నారు. మంగళవారం చికిత్స నిర్వహిస్తున్న క్రమంలో మధ్యాహ్నం 2.30 ప్రాంతంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం పోస్టు మార్టం నిర్వహించి మృత దేహాన్ని మృతుని భార్య, తల్లి దండ్రులకు అప్పగించారు. మృతునికి భార్య, 3 యేండ్ల లోపువున్న ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే అకాల మృతి చెందడంతో గ్రామంలోని రక్తసంబంధీకులు బంధువులతో చోక సంద్రంలో మునిగింది. ఇద్దరు ఆడపిల్ల లతో రోధిస్తున్న మృతుని భార్య, తల్లి దండ్రులను చూస్తూ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.అప్పుల బాధతో చిన్న వయసు లోనే అకాల మృతి చెందిన మాగిపోగు ప్రవీణ్ కుమార్ భార్యతో పాటు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# అన్ని రాజకీయ పార్టీ నేతలకు సూచనలు

## డిఎస్పీ టి. వెంకటేశులు



మైదుకూరు, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ టి. వెంకటేశులు ఆధ్వర్యంలో మైదుకూరు యు/జి. పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ.పి. మస్తాన్ ఎస్.ఐ. బి. ఘణా మద్దిలేటి ఆధ్వర్యంలో మైదుకూరు మండలంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులను స్టేషన్‌కు పిలిపించి రాబోవు ఎన్నికల ఫలితాల రోజు వారు ప్రవర్తించవలసిన తీరును గురించి వారికి ఎన్నికల కౌటింగ్ సంబంధించి నిబంధనలు వివరించారు. ఎన్నికల కోడ్ జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల ఫలితాల రోజున ఎటువంటి సాంఘిక కార్యకలాపాలు కానీ హింసాత్మక ఘటనలకు పాల్పడినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరూ కూడా నలుగురికి మించి గుమికూడి ఉండరాదన్నారు. ఎన్నికల కౌంటింగ్ రోజున గ్రామాల నుండి రాజకీయ పార్టీల కార్యకర్తలను కానీ ఇతర వ్యక్తులను కానీ మైదుకూరుకు రాకూడదన్నారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎవరు కూడా అల్లర్లకు పాల్పడినట్లయితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకొనబడుతుందన్నారు. కౌంటింగ్ రోజున ఎటువంటి బాణసంచా లేక టపాసులు కాల్చడం వంటివి నిషేధించడం జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలు పాల్పడవకూడదని అట్లు చేసిన వారిపైన రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.

# దివ్యాంగుల పిల్లల నమోదు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మండల స్థాయిలలో దివ్యాంగులై పిల్లల నమోదు పక్రియ జరుగుతుందని ఈ సర్వే కార్యక్రమం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారులు యం. పద్మలత, నరహరి శర్మ ఆదేశాల మేరకు మండల స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు భవిత కేంద్రం ఐఆర్‌పిలు జి. ఆదిలక్ష్మి, ఎన్. రత్న ప్రసాదు తెలిపారు. దివ్యాంగులు సర్వే నమోదులో భాగంగా వారు మాట్లాడుతూ 1 నుండి 18 సంవత్సరాలు లోపల దివ్యాంగ పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం అలాగే భవిత కేంద్రంలో బుద్ధిమాన్యత, వినికిడి లోపం, సరిబ్రర్ పాల్స్, దృష్టిలోపం, బౌన్ సింద్రోమ్, లోకోమోటర్ మొదలైన 21 రకముల వైకల్యాలను గర్తించి వారిని భవిత కేంద్రంలో చేర్పించడం జరుగుతందన్నారు. అలాగే వారికి ప్రభుత్వం తరపున సమగ్ర శిక్ష తరపున అన్ని రకాల అలెవెన్సులు అందించడం జరుగుతుందన్నారు. వారికి అవసరమైన ఉపకరణాలు అందిస్తామన్నారు. అదేవిధంగా బడి బయట దివ్యాంగ పిల్లలను గుర్తించి భవిత కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నమోదు కార్యక్రమం జూన్ 9వ తేదీ వరకు కొనసాగుతుందని ఐఇఆర్‌ఆర్‌పిలు తెలిపారు. అలాగే మండలంలో ఎవరైన దివ్యాంగ పిల్లలుంటే ఈ నెంబర్లకు 9618436278, 7997404349 తెలుపాలన్నారు.

# మెజార్టీ ఎవరికో?

మొదటిపేజీ తరువాయి

మెజార్టీని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మెజార్టీ పై కూటమి నాయకులు దీమా వ్యక్తం చేస్తుంటే, అదే స్థాయిలో వైసీపీ నాయకులు కూడా దీమా వ్యక్తం చేస్తుండడంతో నాలుగో తేదీన తెరుచుకోనున్న ఈవీఎం లలో ఓబులవారిపల్లి లో జరిగిన పోలింగ్ ఎవరికి అనుకూలంగా మారనందో తేలనుంది. మరి రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ సొంత మండలంలో కూటమి సత్తా చాటనుందా లేక గత ఎన్నికల వైభవంను వైసిపి తిరిగి పొందనుందా తెలియాలంటే మరి కొద్దిరోజులు ఆగాల్సిందే.

# బద్వేలు ఫలితాలు..!

మొదటిపేజీ తరువాయి



ఉంటే చాలు ప్రతి చోట ఎన్నికల్లో ఎవరు విజేత,ఎవరు ఎంత మెజార్టీ తో గెలిచే అవకాశం వుంది అంటూ చర్చించుకోవడం కనిపిస్తుంది.అధికార. వైసీపీ మరో సారి అధికారంలోకి రావాలని లక్ష్యంతో బరిలోకి దిగడం అత్యధిక మెజారిటీతో గెలుస్తామన్న దీమలో ఉన్న విషయం తెలిసిందే. ప్రతిపక్ష పార్టీలు టిడిపి, బిజెపి,జనసేన కలసి ఉమ్మడి అభ్యర్థిని బద్వేల్ బరిలో నిలిపిన విషయం విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా అధికార వైసీపీ పార్టీ పట్ల ఉద్యోగ వర్గాలు, రైతులు, వ్యవసాయదారులు, నిరుద్యోగులు, వివిధ శిక్షణ కలిగిన రంగాలలో నైపుణ్యత సాధించుకున్న యువత ఉద్యోగాలు సాధించేందుకు ఎంతో మంది గత ఐదేండ్లుగా ఎదురు చూస్తున్న యువతలో గూడుకట్టు కున్న ఆవేదనతో ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉన్న యువత ఎక్కువగా ప్రతికూలతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అధికార పార్టీ నేతలే చెపుతున్నారు.బద్వేలు నియోజక వర్గంలో అధిష్టానం పై వ్యతిరేక విధానాలను అమలు చేయడం జరిగిందని. పోరుమామిల్ల,బద్వేలు,,ప్రధాన పట్టణ ప్రాంత ప్రజలు ఏ వైపు మొగ్గు చూపు తున్నారో వారికే ఎమ్మెల్యే గా విజయం సాధించడం ఖాయమని పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు పేర్కొంటున్నారు.

# చెన్నూరులో పోలీసుల కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

## అనుమానితుల ఇళ్లలో తనిఖీ చేసిన పోలీసులు



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరు పోలీసు స్టేషన్ పరిధిలోని చెన్నూరు టౌన్ లోని నానాపురంలో బుధ వారం సాయంత్రం చెన్నూరు పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు చెన్నూరు సీఐ పార్థసారథి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి అనుమానిత ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అలాగే అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేశారు.అలాగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో రౌడీ షీటర్లతో మాట్లాడుతూ గొడవలకు అల్లర్లకు పాల్పడి చిన్న వయసులోనే జైలు పాలు కావద్దని గొడవల జోలికి వెళ్లి బం గారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జీవితాలను చిన్నా భిన్నం చేసుకోరాదని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జాకీర్ హుస్సేన్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహిస్తాం..!

మొదటిపేజీ తరువాయి



చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో మొత్తం 13,04,256 ఓట్లతో 79.57 శాతం పోలింగ్ టర్న్ అవుట్ నమోదయిందన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ద్వారా జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాలకు 22,669, కడప పార్లమెంట్‌కు 22,657 ఓట్లు పోలయ్యాయన్నారు. కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో.. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఈవిఎం లను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. 124- బద్వేలు నియోజకవర్గానికి సంబంధించి 272 పోలింగ్ స్టేషన్ల పోలింగ్స్‌కు గాను 20 కౌంటింగ్ రౌండ్లు, 126- కడపకు సంబంధించి 287 పోలింగ్ స్టేషన్లకు 21 కౌంటింగ్ రౌండ్లు, 129-పులివెందులకు 301 పోలింగ్ స్టేషన్లకు 22 రౌండ్లు, 130-కమలాపురంకు 251 పోలింగ్ స్టేషన్లకు గాను 18 రౌండ్లు, 131- జమ్మలమడుగుకు 315 పోలింగ్ స్టేషన్లకు గాను 23.రౌండ్లు, 132-ప్రొద్దుటూరు 268 పోలింగ్ స్టేషన్లకు గాను 20 రౌండ్లు, 133-మైదుకూరు అసెంబ్లీ 269 పోలింగ్ స్టేషన్లకు గాను 20 కౌంటింగ్ రౌండ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 25న కౌంటింగ్ స్టాఫ్‌కు మొదటి రాండమైజేషన్, జూన్ 2న రెండవ రాండమైజేషన్, అలాగే 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 5 గంటలకు 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కౌంటింగ్ ప్రక్రియ అంత కూడా ఎన్నికల సాధారణ/ కౌంటింగ్ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని, కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటల లోపు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం/హాల్‌లోకి అభ్యర్థి లేదా కౌంటింగ్ ఏజెంట్ ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సర్పంచ్, మేయర్, ఇతర కార్పోరేషన్ చైర్మన్‌లు, లోకల్ బాడీ మెంబర్లు, తదితర ప్రజా ప్రతినిధులకు కుడా అనుమతి లేదన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా జూన్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ముపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు.. సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సర్కిల్‌లో కనీస సౌకర్యాలు కరువు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం శరవేగంగా చిట్వేలి ప్రాంతంలో అభివృద్ధి చెందిన ప్రాంతం అంబేద్కర్ సర్కిల్ ఆ ప్రాంతం లో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వారి పాలిట శాపంగా మారుతుందని చెప్పవచ్చు సాధారణ ఎన్నికల ముందు ఆగ మేఘాల మీద ఆ ప్రాంతంలో బోరు వేయడం జరిగింది ఆ ప్రాంత వాసులకి నీటి సమస్య తీరుతుందని వారి ఆనందపడ్డారు దురదృష్టం బోరు వేసి నెలల గడుస్తున్నప్పటికీ కూడా ఆ మాట ఊసి ఎత్తుకుపోవడం అక్కడ ఉన్న ప్రజలు నిరాశతో ఎదురు చూస్తు న్నారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఉన్న ఆ ప్రాంతం రాత్రివేళ చీకటమయంగా ఉండడం చాలా బాధాకరము కనీసం వీధిలైట్లయినా సరే ఆ ప్రాంతంలో పంచాయతీ అధికారులు ఏర్పాటు చేయవలెనని వారు డిమాండ్ చేస్తున్నారు పూర్తిగా కాలువల్లో చెత్త వేస్తూ ఉన్నప్పటికీ కూడా పంచాయితీ అధికారులు గానీ సాగునీటి శాఖ అధికారులు కానీ వర్షాకాలం ప్రారంభం అవుతున్న వేళ పై ప్రాంతం నుండి వచ్చే నీరు వెళ్లలేక పోతుందని ఆలోచన లేకపోవడం అధికారుల పనితీరుకు దర్పణం ఏది ఏమైనప్పటికీ అభివృద్ధి పథంలో దూసుకుపోతూ ఉన్న సౌకర్యాల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది ప్రభుత్వానికి కట్టవలసిన అన్ని రకాల పనులు మేము కడుతూ ఉన్నప్పటికీ మా పైన అధికారులకు నిర్లక్ష్యం ఎందుకని వారు డిమాండ్ చేస్తున్నారు తక్షణమే మండల స్థాయి జిల్లా స్థాయి ఉన్నత అధికారులు స్పందించి తమ ప్రాంతంలో నీటి వసతి లేకుండా చూసి విధి దీపాలు వెలిగేటట్లు చేసి మాకు న్యాయం చేయాలని ఆ ప్రాంతవాసుల డిమాండ్ అందుకు తగ్గ చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చిట్వేలికి జూనియర్ కళాశాల మంజూరు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి కల నెరవేర్చడంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్, చిట్వేలు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి ప్రోత్సాహం ఎమ్మెల్య కోరుమట్ల శ్రీనివాసులు కృషి వల్ల విజయం సాధించారు దశాబ్దాలగా చిట్వేలికి కళాశాల మంజూరు కలగానే మిగిలిపోయి ఉండేది ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు యొక్క కృషి ఈ సంవత్సరమే 2024 25 సంవత్సరానికి చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళాశాల మంజూరైనట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమ రెడ్డి ప్రకటన విడుదల చేశారు కళాశాలలో ఎం.పీ.సీ సీ.ఈ.సీ గ్రూపులో మాత్రమే ఉన్నాయని 40 సీట్ల వరకు మాత్రమే పరిమితం అని క్లాసులు కూడా ప్రారంభమవుతాయని తెలియజేయడం జరిగింది కళాశాల మంజూరుకు కృషి చేసిన స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులకు ఎమ్మెల్ కురుమట్ల శ్రీనివాసులకు చిట్వేలి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

# అట్లూరు లో పోలీసులు కార్డెన్ సెర్చ్



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండల పరిధిలోనీ కమలా కూరు గ్రామంలో బద్వేల్ రూరల్ ఎస్సై, అట్లూరు ఎస్సై కేసీ రాజువారి సిబ్బందితో కలిసి బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు గ్రామంలోని ప్రజలతో మీటింగ్ నిర్వహించి జూన్ 4వ తేదీన రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల నేపథ్యం లో మండలంలో ఎవరూ కూడా అల్లర్లు చేయకూడదని గ్రామాలలో ప్రశాంత ౕమైన వాతావరణం ఉండేలా చూడాలని గొడవలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు బుక్ చేసి రిమాండ్‌కు పంపిస్తామని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలని ఎక్కడైనా ఏదైనా కూడా గొడవలు జరిగినా అల్లర్లు చేసే దానికి ప్రయత్నించిన కూడా మీకు తెలిసిన వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని బద్వేల్ రూరల్ ఎస్సై అట్లూరు ఎస్సై కేసిరాజు పేర్కొన్నారు

# పూర్తిస్థాయిలో సర్వే జరిపి దివ్యాంగ పిల్లలను గుర్తిస్తాం

## ఐఈఆర్‌పి శ్రావణి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రంలోని దివ్యాంగుల నిలయం భవిత కేంద్రం ద్వారా దివ్యాంగులు మానసిక చైతన్యం పొందడానికే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఐఆర్ఈపి శ్రావణి తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకాష్ రెడ్డి, సహిత జిల్లా విద్యా కోఆర్డినేటర్ జనార్ధన్ ఆదేశాల మేరకు ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడుల సూచనల మేరకు మండలంలో దివ్యాంగుల గుర్తింపు సర్వే ముంబరం చేసినట్లు ఐ ఈ ఆర్ పి శ్రావణి తెలిపారు. వారం రోజులుగా మండలంలోని కోటకొండ, కోటకొండ ఎగువ సుగాలి తండా, కుక్కరాజుపల్లి, గోపిదిన్నె, కొటాల, ఆర్ ఎన్ తాండ, జుంజుర పెంట పంచాయతీలలో దివ్యాంగ పిల్లలను గుర్తించి వారికి ఇతర విద్యార్థుల తరహాలో విద్యాభ్యాసం పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో ఇప్పటివరకు ఎనిమిది మంది దివ్యాంగ పిల్లలను గుర్తించినట్లు చెప్పారు. మండలం మొత్తం పూర్తిస్థాయిలో సర్వే జరిపి దివ్యాంగ పిల్లలను గుర్తించి స్థానిక భవిత కేంద్రంలో వారికి మానసిక చైతన్యం తో పాటు విద్యాభ్యాసం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆమె వెంట స్థానిక భవిత కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెలవలిలో విస్తృతంగా పోలీసుల తనిఖీలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: గ్రామాల్లో ఎన్నికల నేపథ్యంలో సామరస్యంగా ఉండాలని ఏదైనా ఘర్షణలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని రాజుపాళెం ఎస్ఐ పి.తులసి నాగప్రసాద్ హెచ్చరించారు. బుధవారం ప్రొద్దుటూరు రూరల్ సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో వెలవలి గ్రామంలో విస్తృత తనిఖీలు నాకాబంది నిర్వహించారు ఎవరైనా మారణా యుధాలు కలిగి ఉంటే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు గ్రామంలోని గడ్డివాములు, బయలు ప్రదేశం అన్ని రాజకీయ పార్టీ నాయకుల ఇండ్లలో సోదాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆయా గ్రామాల రాజ కీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు ఓట్ల లెక్కింపు జరిగేంత వరకు ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందువల్ల గొడవలు కవ్వింపు చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ సిద్దయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 26 నుండి గ్రామ దేవత తిరుణాల



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లె మండలంలోని మాచిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ మిట్టబిడికి సమీపంలో కుడికాలువ గట్టుమీద నిర్మించిన ఆలయంలోగ్రామదేవతలు మారెమ్మ, కాళికా దేవి తిరుణాల నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 26వ తేదీన ఉదయం 8 గంటలకు మహాగణపతి పూజ అమ్మవారి అభిషేకములు నిర్వహించడం జరుగుతుందన్నారు. 27వ తేదీన ఉదయం 9 గంటలకు కలసి స్థాపన నవగ్రహ పూజలు అమ్మవార్లకు అభిషేకం హెూమం కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయ డం జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో చాందిని బండ్లు దర్శనం ఇవ్వనున్నాయి.

# ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన పోతిరెడ్డి రెడ్డయ్య



అట్లూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని అట్లూరు గ్రామానికి చెందిన శ్రీవిద్య స్కూల్ కరెస్పాండెంట్ మస్తాన్ బైక్ పై ప్రమాదవశాత్తు గాయపడి కాలికి శస్త్రచికిత్స చేసుకొన్న ఆయనను విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య బుధవారం ఆయనను పరామర్శించి ఆయన ఆరోగ్యపరమైన విషయాలను తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని అబ్బిరెడ్డి స్వామి ఆశీస్సులు మీపై ఉండాలని ఆయన పేర్కొన్నారు. వరికుంట గ్రామానికి చెందిన రామ్ నర్సింహులు తమ్ముడు రామ్ లక్ష్మీనరసయ్యకు తాటి జెర్రీ కరిచి విశ్రాంతి తీసుకుంటున్న వారి ఇరువురి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం వారు ఇరువురు తొందరగా కోలుకోవాలని శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామినీ వేడుకున్నట్లు రెడ్డెయ్య తెలిపారు. ఆయన వెంట బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవ, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు



రామాపురం మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికల ఫలితాల దృష్ట్యా ఎవరైనా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని అలా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని లక్కడిపల్లి సిఐ జీవన్ గంగనాథ్ బాబు అన్నారు. అన్నమయ్య జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు రాబోయే ఎన్నికల ఫలితాల దృష్ట్యా లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానంద్ బాబు, కేంద్ర బలగాలు, రామాపురం ఎస్ఐ లక్ష్మి ప్రసాద్ రెడ్డి సిబ్బంది, బుధవారం శుద్ధ మల్ల పంచాయతీ దూదేకులపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి, కల్పనాయుని చెరువు గ్రామములో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వ హించారు. రాబోయే ఎన్నికల ఫలితాల దృష్ట్యా ప్రజలు గ్రామాలలో ఎలాంటి నేరాలకు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, ఎవరైనా అట్లు ప్రవర్తించిన వారిపై కేసులు నమోదు చేస్తామని, అవసరమైన వారిపై హిస్టరీ షీట్ కూడా ఓపెన్ చేస్తామని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



వీరబల్లి, మేజర్ న్యూస్ మండలంలోని పెద్దవీడు పంచా యతీలో రెడ్డివారి పల్లి దగ్గర మాండవ్య నది ఒడ్డున గుట్టపైన వెలసిన అతి పురాతనమైన లక్ష్మీ నరసింహ స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అభిషేకాలు, హెూమము నిర్వహించారు. జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు ఆలయ ధర్మకర్త విశ్వ నాథరెడ్డి తెలిపారు. ప్రతి ఏటా ఇక్కడ స్వామివారికి నరసింహా స్వామి జయంతి సందర్భంగా అభిషేకాలు పూజలు హెూమము నిర్వహిం చడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. దీంతోపాటు వచ్చిన ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రసాదాలు కూడా పంపిణీ చేశారు. అదే రోజు రాత్రి భక్తుల కోసం బాలనాగమ్మ నాటకమును ప్రదర్శించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అర్చకులు రాఘవస్వామి రామస్వామి పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎన్‌పిఎల్ సీజన్ 8 ప్రారంభం

### గెలుపు ఓటములు లను సమానంగా స్వీకరించాలి డీఎస్పి చైతన్య



నందలూరు, మేజర్ న్యూస్ ఉమ్మడి జిల్లాలో క్రికెట్ అనగానే గుర్తుకు వచ్చేది నందలూరు. అటువంటి నందలూరు లో అరవపల్లి ప్లే గ్రౌండ్ యూత్ ఆధ్వర్యంలో ఎన్‌పిఎల్ (నందలూరు ప్రీమియర్ లీగ్)ఏడు సీజన్లు దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఎనిమిదవ సీజన్ అరవపల్లె ప్లే గ్రౌండ్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. పండుగను తలపించే ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజంపేట డిఎస్పి చైతన్య హాజరై రిబ్బన్ కట్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి చైతన్య మాట్లాడుతూ క్రీడలకు, క్రీడాకారులకు నందలూరు పుట్టినిల్లు అని ఇక్కడ నుంచి ఎంతోమంది బాలికలు, బాలురు క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సబ్ సెంటర్లో శిక్షణ పొంది వివిధ విభాగాల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రదర్శన కనుపరుస్తున్నారని, అలాగే ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చునని అన్నారు. క్రీడాకారులు ఆవేశాలకు లోనుకాకుండా స్నేహపూరిత వాతావరణంలో క్రికెట్ ను ఆడాలని, ఆటల ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, కొత్త పరిచయాలు ఏర్పడుతాయని అన్నారు. అనంతరం మొదటి మ్యాచ్ నందలూరు ప్రెస్ క్లబ్, నందలూరు పోలీస్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో పోలీస్ జట్టు కెప్టెన్ ఎస్సై జహీర్ అహమద్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 49 పరుగులు సాధించాడు. బౌలింగ్‌లో కూడా రాణించి రెండు వికెట్లు సాధించి విజయంలో కీలక పాత్ర వహించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఎస్సై జహీర్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ను సోను మరియు కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మస్తానయ్య, మదర్ ల్యాండ్ స్పోర్ట్స్ ప్రెసిడెంట్ వేపగుంట సాంరాజ్, కమిటీ సభ్యులు పల్లె గ్రీస్మంత్ రెడ్డి,శివకోటి, ముమ్మిడిశెట్టి సుధా కర్, మున్నా, రంజిత్, హరికృష్ణ, పుత్త శంకర్, రాము, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు టీవీఎస్ మోపెడ్లు పంపిణీ



రాజుపాళెం,మేజర్ న్యూస్: పంట పొలాలకు వెళ్లేందుకు వీలుగా విజేతలైన రైతులకు గ్రోమోర్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మూడు టీవీఎస్ ద్విచక్ర వాహనాలను అందించారు కొర్రపాడు గ్రామంలోని గ్రామ చావిడి దగ్గర గ్రోమోర్ సంబరాల కార్యక్రమం నిర్వహించారు లక్కీ డిప్ ద్వారా విజేతలైన రైతులకు కోరమండల్ కంపెనీ జోనల్ మేనేజర్ ఎల్ .వి రమణారెడ్డి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొని టీవీఎస్ ద్విచక్ర వాహనాలను అందించారు. గ్రోమోర్ కంపెనీ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పంటలో సశరక్షణకు నాణ్యమైన పురుగుమందులు ఎరువులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారి నర్సిరెడ్డి మార్కెటింగ్ అధికారి లింగారెడ్డి మల్లికార్జున, సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు

## స్నేహం ఫౌండేషన్ నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం



కడప నగరంలోని స్నేహం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు స్నేహం ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసన్న, మీ కోసం సేవా సంస్థ విష్ణువర్ధన్, బాసట ఈశ్వరయ్య, ఏకలవ్య ఫౌండేషన్ సభ్యుడు సుబ్బయ్య పాల్గొన్నారు.

# అంతా గందరగోళం... ఆహ్లాదానికి తావు ఎక్కడ?



బద్వేలు మేజర్ న్యూస్: ఉరుకుల పరుగుల పట్టణ జీవితంలో ప్రజలకు కాసింత ఊరట నిచ్చేది ఉద్యానవనాలు పూర్వం వృక్ష సంపద అధికంగా ఉండే కాలంలో పట్టణ పరిసర ప్రాంతాల్లో సైతం భారీ వృక్షాలు వీధి అరుగులు అక్కడక్కడ కనిపించేవి మారుతున్న కాలంతోపాటు వృక్ష సంపద కనుమరుగు కావడం కాంక్రీట్ జంగిల్ వంటి పట్టణాలలో అడుగు స్థలం దొరికిన అణువుగా మార్చుకొని నివాస గృహాలు కట్టుకుంటున్న నేటి కాలంలో వీధి అరుగులు ఎప్పుడో అంతరించిపోయాయి. బద్వేలు పట్టణంలో 80 వేలకు పైచిలుకు జనాభా ఉన్నప్పటికీ నగరం మొత్తం మీద కాసేపు సేద తీరేందుకు అనువైన ప్రదేశమే కరువైంది సాధారణంగా గ్రామపంచాయతీలు మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన అనంతరం మున్సిపల్ పార్కులను ఏర్పాటు చేయడం రివాజు బద్వేలు మున్సిపాలిటీ ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా ఎడాపెడా పన్నులు రాబట్టుకోవడం మినహాయించి స్థానికులకు ఉపయోగకరమైన పని ఏది చేసిన దాఖలాలు లేవు కలుషిత వాతావరణం ఎరువులతో పండించిన పంటలు తదితర కారణాలవల్ల బీపీ షుగర్ థైరాయిడ్ ఊబకాయం వంటి శారీరక సమస్యలతో ఉదయం పూట వ్యాహాలికి వెళ్లాలంటే పట్టణంలో సరైన ప్రదేశం లేదు తప్పనిసరి పరిస్థితులలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సిద్ధవటం రోడ్డు లోని మార్కెట్ యార్డు మైదుకూరు రోడ్డు లోని ఎస్ బి వి ఆర్ కళాశాల వంటి ప్రాంతాలను స్థానిక ప్రజలు మార్నింగ్ వాక్ కోసం ఎన్నుకుంటున్నారు వయోవృద్ధులు నడివయస్కులు గందరగోళంగా ఉన్నా పట్టణ వాతావరణం నుంచి వేరుపడి కాసేపు సేద తీర్చుకునేందుకు పట్టణంలో ఏ విధమైన ఉద్యానవనం లేదు శారీరక దారుణ్యంపై ఆధారపడి ఎంపికయ్యే ఉద్యోగాల కోసం యువత ప్రధాన రహదారుల వెంటే పరిగెత్తుతూ కనిపించడం బద్వేలు పట్టణంలో సాధారణమైన అంశం పట్టణానికి నాలుగు పక్కల విస్తృతంగా ఉన్న డీకేటి స్థలాలు నివాస ప్రాంతాలుగా మారి కబ్జాదారులకు కాసులు కురిపిస్తూ ఉండగా పట్టుమని పది నిమిషాలు సేద తీరేందుకు మున్సిపల్ పార్కు వంటి నిర్మాణాని చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ సంబంధిత మునిసిపల్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు జిల్లాలో ప్రధానమైన కడప ప్రొద్దుటూరు వంటి పట్టణాలలో ప్రజలకు అందుబాటులోనే మున్సిపల్ పార్కులు కనిపిస్తాయి నానాటికి విస్తరిస్తున్న పట్టణ జనాభా పట్టణ పరిధి వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎన్జీవో కాలనీ సమీపంలో కానీ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న సాయిబాబా గుడి సమీపంలో గాని నాలుగైదు ఎకరాల విస్తీర్ణంలో ఒక మంచి ఉద్యానవనాన్ని నిర్మించి యువకులు వ్యాయామం చేసుకునేందుకు పరికరాలను పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు ఉయ్యాలలు వంటి పరికరాలను ఏర్పాటుచేసి నీడనిచ్చే చెట్లను సేద తీరెందుకు సిమెంటు బల్లలను నిర్మిస్తే స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.ఈ సందర్భంలో మనం చెప్పుకోవలసిన విషయం ఏమిటంటే బద్వేలు పట్టణం గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలోనే ప్రస్తుతం కూరగాయలు మార్కెట్ ఉన్న ప్రాంతంలో యువకుల శారీర దారుణ్యం కోసం దండాలు బస్కీలు తీసేందుకు వ్యాయామ పరికరాలతో మైదాన ప్రాంతం ఉదయం పూట వార్తాపత్రికలు చదువుకునేందుకు గ్రంథాలయం వంటి ఏర్పాట్లు ఉండేవి మున్సిపాలిటీ అయిన తర్వాత మాత్రం పట్టణ ప్రజల సౌకర్యాల మాట అటు ఉంచి పన్నుల బాదుడు మినహా మరే ఇతర చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది కోట్లాది రూపాయలు పట్టణానికి నిధులు మంజూరు చేశామని చెప్పుకునే నాయకుల సైతం ఈ అంశం గురించి ఆలోచించకపోవడం శోచనీయం వీలైనంత త్వరగా అందరికీ అందుబాటులో ఒక మంచి మున్సిపల్ పార్కును ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు తోడ్పడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్



రాయచోటి,మేజర్ న్యూస్ జూన్ 4న జరగబోయే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీవోలు, వివిధ నోడల్ అధికారులతో జూన్ 4వ తారీఖున జరగబోయే ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగాలని అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పగడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ హాల్స్ లో పనిచేయబోయే సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సిబ్బందికి ఎటువంటి సందేహాలు లేకుండా చూడాలన్నారు. రౌండ్ల వారీగా ఫలితాలను త్వరితగతిన ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, నోడల్ అధికారులు, ఎలక్షన్స్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను భంగం కలిగిస్తే కఠిన చర్యలు : సి.ఐ., ఎస్.ఐ.



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండల పరిధిలోని అన్ని గ్రామ సర్పంచులకు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సందర్భంగా గ్రామాల్లో శాంతి భద్రతలకు ఇబ్బంది కల్పిస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాక గెలుపు అనంతరం బాణా సంచా, ర్యాలీలు నిర్వహించకూడదన్నారు . ఎన్నికల ఫలితాలనంతరం శుభాకాంక్షలు ఫోన్లోనే చెప్పుకోవాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని గ్రంథాలయంలో రెండు రోజులుగా విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహించారు విద్యార్థులలో ఉన్నటు వంటి సృజనాత్మకతను వారిలో ఉన్నటువంటి టాలెంట్ ను ప్రోత్సహించడానికి విద్యార్థుల చేత మెడిటేషన్ చిత్రలేఖనం, హ్యాండ్ రైటింగ్ పై శిక్షణ, వ్యాయామం, నీతి కథలు, పుస్తక పఠనం, తెలుగు పద్యాల పై శిక్షణ తరగతులు నిర్వహించారు అనంతరం పిల్లలతో చెస్ ఆటలు ఆడించారు ఈ శిక్షణ శిబిరానికి 25 మంది విద్యార్థులు హాజరై ఆనందంగా గడిపారు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సమ్మర్ క్యాంపు తరగతులకు పంపించి వారి అభివృద్ధికి తోడ్పడాలని గ్రంథాలయ అధికారి ఎం సుధాకర్ తెలియజేశారు.